WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, ఫిబ్రవరి 24, 2025 | సంపుటి - 21 | సంచిక 159 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలంగాణ గ్రాండ్ మాస్టర్‌కు కాంస్యం



న్యూఢిల్లీ, (నినాదం):

భారత గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్ కాపెల్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిశాడు. ఫ్రాన్స్ వేదికగా జరిగిన ఈ చాంపియన్‌షిప్‌లో 7 పాయింట్లు


2

## నీ జతలేక.. పిచ్చిది కాదా

- బార్డర్ దాటొచ్చిన టైగర్స్
- విడిపోయిన జంట పులులు
- తూర్పునొకటి పడమరనొకటి
- తోడుకోసం ఫారెస్ట్ లో అన్వేషణ
- దరి చేరుతాయా? నది దాటుతాయా?


జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):


నీ జత లేక పిచ్చిది కాదా...అనే సినిమా పాటను మనం వినే ఉంటాం ఆ సినిమా పాట తరహాలోనే ఇక్కడ అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు ఆగమాగ మవుతున్నాయి. గత పది రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం



4

# విమాన గోపురం స్వర్ణమయం







వివరాలు 2లో..

## ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

- దేశంలోనే మొట్టమొదటి ఎత్తయినదిగా రికార్డు
- నానో టెక్నాలజీ.. 50 ఏళ్ల గ్యారంటీ

యాదగిరిగుట్ట, (నినాదం):

ఎన్నాళ్లో వేచిన సువర్ణ సంకల్పం సాకారమైంది.

భక్తుల కొంగు బంగారం యాదగిరి గుట్ట బంగారు కొండగా సువర్ణశోభతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దివ్య సువర్ణ రాజగోపురాన్ని లక్ష్మీ నారాసింహుడికి అంకితం చేశారు. యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆలయంలో దివ్యవిమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేకంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌తో కలిసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు సీఎం. 108 కలశాల్లో 40 జీవ నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు. ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.

ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య, పక్ష్య, గరుడ, సువర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు.



## బర్డ్ ఫ్లూ భయం వద్దు

### చికెన్ తినడం సురక్షితం



వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం 70 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండటంతో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నా చనిపోతుందని స్పష్టం చేసింది. మన భారత దేశంలో 100డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలోనే చికెన్, గుడ్లు వండుతారని..అందువల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని...నిర్భయంగా చికెన్ ప్రియులు చికెన్, గుడ్లు తినవచ్చని పేర్కొంది.

4

## కిక్కే కిక్కు!



### తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది.

## వంట నూనె వినియోగాన్ని తగ్గించండి

### దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం

### మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ ఆందోళన

ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలి పారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటి నుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు.



2లో..

## బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన



పీఠాధిపతి స్వామి ధీరేంద్ర కృష్ణ శాస్త్రితో కలిసి ప్రత్యేక పూజలు చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో బాగేశ్వర్ ధామ్‌ను సందర్శించారు. బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి స్వామి ధీరేంద్ర కృష్ణ శాస్త్రితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన క్యాన్సర్ ఆస్పత్రికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

## నీరా కేఫ్ తొలగించం

- మూసివేయాలనే ప్రతిపాదనలు లేవు
- ప్రచారాన్ని ఖండించిన ప్రభుత్వం

## రూపురేఖలు మార్చారు

నీరా కేఫ్‌ను సుల్తాన్ బజార్‌లోని చాట్ భండార్‌లాగా మార్చారు : శ్రీనివాస్ గౌడ్



4లో..


# సన్నగిల్లిన ఆశలు

### గంటలు గడుస్తున్న కొద్దీ టెన్షన్..

- నిర్విరామంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్
- పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,

మహబూబ్‌నగర్, (నినాదం):

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా రక్షించేందుకు అధికార యంత్రాంగం తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించి.



వివరాలు 2లో..

## ఆప్ విపక్ష నేతగా అతిషి

### తొలి మహిళగా రికార్డు



అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పా విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి పేరు ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

2

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతున్నారు
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



2

## కాంగ్రెస్‌ని ఎవ్వరూ నమ్మడం లేదు



### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

### కాంగ్రెస్ పార్టీకి వచ్చేది గాడిద గుడ్డే: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, (నినాదం):

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

▸▸తరువాయి 2లో

## ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2

హైదరాబాద్, (నినాదం):

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని

## గ్రాండ్ విక్టరీ

### పాకిస్తాన్‌ను చిత్తు చేసిన భారత్



- సెంచరీతో రెచ్చిపోయిన విరాట్ కోహ్లీ
- చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!

4

## వైసీపీని ప్రజలు మర్చిపోయారు



2

- ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి జగన్ కుట్ర
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, (నినాదం):

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. జగన్ అహంకారం లెక్కలేనితనం కారణంగానే ప్రజలు

## భూ వివాదాలే హత్యకు కారణం

### రాజలింగమూర్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు

- మొత్తం 10 మంది పాత్ర... ఏడుగురు అరెస్ట్... పరారీలో ఉన్న ముగ్గురు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి, (నినాదం):

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో చిక్కుముడి వీడింది. కేసు మిస్టరీని పోలీసులు ఛేధించారు. నిందితులను అరెస్టు చేశారు.

7

# సన్నగిల్లిన ఆశలు..

అర్ధరాత్రి నుంచి సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఉదయం 9 గంటలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నాయి. అక్కడి పరిస్థితిని బయట ఉన్న అధికార యంత్రాంగానికి చేరవేశారు. దీంతో అధికారులు సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు నిపుణులతో చర్చించి అక్కడి మట్టి దిబ్బలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అవసరమైన మెటీరియల్ లోపలికి తరలిస్తూ బయటికి తీసుకు వస్తున్నారు. తాజాగా అక్కడ జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్‌కు సంబంధించిన చిక్కాయి. కాగా, సహాయక చర్యల్లో 130 మంది ఎన్డీఆర్ఎఫ్, 24 మంది హైడ్రా సిబ్బంది, 24 మందితో కూడిన సైన్యం బృందం, 24 మందితో కూడిన సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్, 120 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నారు. అయితే ఘటనా స్థలంలో కూలిన మట్టి, నీటితో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. సొరంగ మార్గంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలగా, సహాయక బృందాలు 13.5 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీటితో అడ్డుపడుతున్నాయి. వాటిని దాటుకుని ఘటనా స్థలానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, నీటి ఉధృతికి టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్లు వెనక్కి వచ్చింది. దీంతో పైకప్పు కూలిన ప్రాంతానికి 200 మీటర్ల గ్యాప్ ఏర్పడింది. అందులో 8 మంది చిక్కుకున్నారని భావిస్తున్నారు. వారి పేర్లు పిలిచినప్పటికీ అటువైపు నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదు. ఆక్సిజన్ కూడా లేకపోవడంతో వారు సజీవంగా ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. టన్నెల్ పనుల్లో 14 కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో ప్రమాదం చోటుచేసుకున్నది. దీంతో సొరంగమార్గంలో 11 కిలోమీటర్ల నుంచి 3 అడుగుల మేర నీరు, బురద నిలిచిఉంది. ఈ నేపథ్యంలో 11వ కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్‌లో వెళ్లిన సహాయక సిబ్బంది నుంచి 14 కి.మీ. వరకు నడుచుకుంటూ వెళ్లారు. అయితే ప్రమాద సమయంలో టన్నెల్ బోరింగ్ మిషన్ వెనుక భాగం దెబ్బతిన్నది. మిషన్‌కు రెండువైపులా పూర్తిగా మట్టి, బురద నిండిపోయింది. దీంతో అతికష్టంమీద బోరింగ్ మిషన్ ముందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేరుకున్నారు. కాగా, నీరు, మట్టి, బురద తోడేవరకు అందులో చిక్కుకున్న వారిని అందులోనుంచి బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడింది. ప్రమాద సమయంలో టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్ల వెనకకు వచ్చిందని ఏజెన్సీ వెల్లడించింది. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఉన్నతాధికారులు చేరుకున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# కాంగ్రెస్‌ని ఎవ్వరూ నమ్మడం లేదు



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు. గత రెండు ప్రభుత్వాలు రూ. 9 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని విమర్శించారు. మన తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒక సారి గెలిచిన రాష్ట్రంలో మళ్లీ ఆ పార్టీ గెలవడం లేదని ఎద్దేవా చశారు. నిజమైన మార్పు తెలంగాణలో రాలేదని విమర్శించారు. తెలంగాణలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 27వ తేదీన జరగనున్నాయి. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రంగంలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంటే.. కాదు కాదు.. బీఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుందంటూ బీజేపీ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకొంటున్నారు. అలాంటి వేళ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**విజయవాడ, (నినాదం):**

రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడారు. మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు .. కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతుందని వైఎస్ షర్మిల చెప్పారు. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం .. లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారని వాపోయారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారని చెప్పారు. నిజంగా రాష్ట్ర రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.26 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా.. ధరల స్థిరీకరణ నిధిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతు విలవిల లాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని వైఎస్ షర్మిల అన్నారు. గిట్టుబాటు ధర, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. మార్కెట్‌లో కేజీ టమాట రూ.15లు పలుకుతుంటే .. రైతుకు కిలో రూ. 3 నుంచి రూ. 4లు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చోట రూ. 50 వేలు కూడా ఆదాయం లేదంటే .. టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# తెలంగాణ గ్రాండ్ మాస్టర్‌కు కాంస్యం

సాధించిన తెలంగాణ స్టార్ ప్లేయర్ మూడో స్థానంలో నిలిచాడు. ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ బోయెర్ మహెల్ పసిడి పతకం సాధించగా... భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్ ఇనియాన్ పన్నీర్‌సెల్వం రజత పతకం దక్కించుకున్నాడు.26 దేశాలకు చెందిన 533 మంది ప్లేయర్లు పాల్గొన్న ఈ టోర్నీలో రిత్విక్ 9 రౌండ్‌లలో 7 పాయింట్లు సాధించాడు. ఆరో సీడ్‌గా బరిలోకి దిగిన తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ 6 గేమ్‌లు గెలిచి రెండింటిని ◌ాడ్రా చేసుకున్నాడు. ఒక గేమ్‌లో ఓటమి పాలయ్యాడు. కాపెల్ అంతర్జాతీయ చెస్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం నెగ్గిన రాజా రిత్విక్‌ను తెలంగాణ చెస్ సంఘం కార్యదర్శి జయచంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# విమాన గోపురం స్వర్ణమయం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు. యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశ్వీరాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. దివ్య విమాన రాజ గోపురం యొక్క విశేషాలు... ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్షి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి. మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.



# ఆప్ విపక్ష నేతగా అతిషి

**న్యూఢిల్లీ, (నినాదం):**

అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పా విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి పేరు ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ తొలి సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ సమవేశానికి హాజరయ్యారు. సమావేశానంతరం ఆప్ నేత గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ, లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అతిషిని ఏకగ్రీవంగా నిర్ణయించామని, పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారని ప్రశంసించారు. ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుందని చెప్పారు. అతిషి మాట్లాడుతూ, ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తామని తెలిపారు. అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే మహిళలకు ఆర్థిక సాయం అంశాన్ని ఆమోదించి మార్చి 8న నాటికి వారి అకౌంట్లలో రూ.2,500 వేస్తామని మోదీ హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఈ హామీని అమలయ్యేలా చూడం తమ బాధ్యత అని అతిషి చెప్పారు. ఎన్నికలకు ముందే తాము కాగ్ నివేదికను స్పీకర్‌కు పంపామని, దానిని ఆయన ప్రెజెంట్ చేసినట్టు వాళ్లు (బీజేపీ) గందరగోళం సృష్టించారని తెలిపారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, కొత్త స్పీకర్ ఎన్నిక ఉంటుంది. బీజేపీ నేత విజేంద్ర గుప్తాను స్పీకర్‌గా నామినేట్ చేశారు. ప్రొటెం స్పీకర్‌గా అరవింద్ సింగ్ లవ్లీని ఎల్జీ నియమించారు. 25వ తేదీన గత ఆప్ ప్రభుత్వం అవినీతి, అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతారు.

# వైసీపీని ప్రజలు మర్చిపోయారు

ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆ పార్టీ ధోరణిలో ఇంకా మార్పు రావటం లేదని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శలు చేశారు. ఆదివారం స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల నాయకుడని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎర్రన్న పనిచేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. వైసీపీని ప్రజలు మర్చిపోయారు...కాబట్టే ఏదో ఒక హంగామా చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై వైసీపీ పోరాటం చేయటం లేదని అన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మను గెలిపించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికు ఎన్నికల కోడ్ తెలియదా అని ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.



# ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు



7 మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి పి. విశ్వనాథన్ హాజరయ్యారు.సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంతో పాటు ఇదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయని..పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాని గ్రాడ్యూయేట్స్ ను కోరారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని.. అన్ని ఓట్లు మన అభ్యర్థికే ప్రథమ ప్రాధాన్యతగా పడాలని అభ్యర్థించారు. గ్రామాల వారిగా పట్టభద్రుల ఓట్లు ఎన్ని సాధిస్తారు..ఎలా వారిని ఓటు వేయించాలి తదితర వాటిపై ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా గత పథకాలతో పాటు కొత్త పథకాలను కొనసాగిస్తున్నామని పొన్నం స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడంలో చిత్తశుద్ధిత పనిచేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలిచ్చామన్న సంగతి మరువరాదన్నారు. ఇంకా అనేక విభాగాల్లో ఉద్యోగ భర్తీ ప్రక్రియ చేపడుతున్నామని...పోటీ పరీక్షలు వరుసగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అటు పెట్టుబడుల సమీకరణ..పారిశ్రామిక రంగ విస్తరణ ద్వారా కూడా వేలాది ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న ఉద్యోగ కల్పన ప్రయత్నాలకు మద్ధతుగా పట్టభద్రులు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పొన్నం కోరారు.

# మరోసారి శ్రీలంక అత్యుత్సాహం

**శ్రీలంక :**



శ్రీలంక నావికాదళం ఆదివారం(ఫిబ్రవరి 23) నాడు 32 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేసింది. వారి ఐదు ఫిషింగ్ బోట్లను స్వాధీనం చేసుకుంది. మన్నార్‌కు ఉత్తరాన ఉన్న సముద్ర ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్‌లో ఈ వ్యక్తులను అరెస్టు చేసినట్లు శ్రీలంక నావికాదళం ఒక ప్రకటన విడుదల చేసింది. మరోసారి శ్రీలంక అత్యుత్సాహం.. శ్రీలంక – భారతదేశం మధ్య సంబంధాలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. పొరుగు దేశ అధికారులు ఆదివారం(ఫిబ్రవరి 23) శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారనే ఆరోపణలపై 32 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు ఫిషింగ్ బోట్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మత్స్యకారుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయం గురించి సమాచారం ఇస్తూ, శ్రీలంక నావికాదళం ఒక ప్రకటన విడుదల చేసింది. మన్నార్‌కు ఉత్తరాన ఉన్న సముద్ర ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి ఈ వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపింది. "ఐదు భారతీయ ఫిషింగ్ బోట్లను స్వాధీనం చేసుకున్నారు. 32 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేశారు" అని ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్టు చేసిన మత్స్యకారులను, వారి పడవలను తలైమన్నార్ పీర్‌కు తీసుకువచ్చామని, చట్టపరమైన చర్యల కోసం వారిని మన్నార్ ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగిస్తామని శ్రీలంక నేవీ తెలిపింది. ఈ ప్రకటన ప్రకారం, ఈ సంవత్సరం ఇప్పటివరకు నేవీ 131 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేశారు. శ్రీలంక జలాల్లో అక్రమంగా చేపలు పట్టడంలో పాల్గొన్న 18 పడవలను స్వాధీనం చేసుకుంది. భారతదేశం – శ్రీలంక మధ్య మత్స్యకారుల సమస్య వివాదాస్పద అంశంగా ఉంది. శ్రీలంక నావికాదళ సిబ్బంది పాక్ జలసంధి ప్రాంతంలో భారత జాలర్లపై కాల్పులు జరిపి, శ్రీలంక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణలతో అనేక సార్లు వారి పడవలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంవత్సరం ప్రారంభం నుండి, శ్రీలంక నావికాదళం 131 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, 20 ట్రాలర్లను స్వాధీనం చేసుకుంది. ఈసారి అరెస్టయిన 32 మంది మత్స్యకారులు తమిళనాడుకు చెందినవారుగా భావిస్తున్నారు. తమ సహచరులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జాలర్లు ఆదివారం సమావేశం నిర్వహించారు.

## వంట నూనె వినియోగాన్ని
# తగ్గించండి

**న్యూఢిల్లీ, (నినాదం):**

ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటి నుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్‌లో.. ప్రధాని మోదీ ఊబకాయం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.. ఈ సందర్భంగా ఒక పరిశోధనను ఉదహరించారు.. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కేసులు రెట్టింపు అయ్యాయని అన్నారు. "పిల్లలలో ఊబకాయం సమస్య నాలుగు రెట్లు పెరగడం మరింత ఆందోళన కలిగించే విషయం" అని ఆయన అన్నారు. WHO డేటా ప్రకారం, 2022లో, ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని.. వివరించారు. ఈ క్రమంలో ప్రతి నెలా ఆహారంలో 10 శాతం తక్కువ నూనెను ఉపయోగించాలని సూచించారు. ఇది సవాలుగా తీసుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా.. వారు మరో 10 మందికి ఇలాంటి సవాలు విసరగలరంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ సహా మరికొందరు ప్రముఖుల ఆడియో సందేశాలను కూడా ప్రధానమంత్రి వినిపించారు.. ఊబకాయాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. "ఆహారంలో నూనెను తక్కువగా ఉపయోగించడం.. ఊబకాయంతో పోరాడటం అనేది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదు.. కుటుంబం పట్ల మన బాధ్యత కూడా" అని ప్రధాని మోదీ అన్నారు. ఆహారంలో నూనెను అధికంగా వాడటం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక ఒత్తిడి వంటి అనేక వ్యాధులు వస్తాయి. మన ఆహారపు అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా, మన భవిష్యత్తును బలంగా, ఆరోగ్యంగా, వ్యాధి రహితంగా మార్చుకోవచ్చు... అంటూ మోదీ సూచించారు. దేశంలోని ప్రఖ్యాత డాక్టర్ దేవి శెట్టి మాట్లాడుతూ.. దేశంలోని తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో స్థూలకాయం ఒకటి. భారతదేశ యువత కూడా ఇప్పుడు దీనికి బలైపోతున్నారు. దీని వెనుక ప్రధాన కారణం ఒకరి జీవనశైలిలో చెడు ఆహారపు అలవాట్లను చేర్చడమేనని ఆయన అన్నారు. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుందని ఆయన అన్నారు. మీ ఆహారంలో బియ్యం, బ్రెడ్, చక్కెరను అధిక మొత్తంలో తీసుకోవడం.. దీనితో పాటు, ఆహారంలో అధిక నూనె వాడటం వల్ల కూడా ఊబకాయం సమస్య వస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, బిపి, ఫ్యాటీ లివర్ వంటి తీవ్రమైన వ్యాధులు తలెత్తుతాయి. దీనికోసం, అందరు యువత తమ ఆహారాన్ని నియంత్రించుకోవాలి.. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.. అని సూచించారు.

**బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ ఆస్పత్రికి ప్రధాని మోదీ శంకుస్థాపన**

ఈ సందర్భంగా హిందువుల ఐక్యతకు ధీరేంద్ర శాస్త్రి చేస్తున్న కృషని ప్రధాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధీరేంద్ర కృష్ణ శాస్త్రి తోపాటు మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పాల్గొన్నారు. బాగేశ్వర్ ధామ్ మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఉంది. ప్రధాని మోదీ మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడికి చేరుకున్నారు. పండిట్ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆయనకు ఆతిథ్యం ఇచ్చారు. దీని తరువాత ధీరేంద్ర శాస్త్రి అతన్ని బాలాజీ ఆలయానికి తీసుకెళ్లారు. ఇక్కడ ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేసి, పూలు సమర్పించారు. ఇక్కడి నుండి ప్రధాని మోదీ నేరుగా వేదికపైకి చేరుకున్నారు. ఇక్కడ పండిట్ ధీరేంద్ర శాస్త్రి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. దీని తరువాత, ప్రధాని మోదీ బటన్‌ను నొక్కడం ద్వారా 'బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్' శంకుస్థాపన చేశారు. రూ. 252 కోట్ల వ్యయంతో క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. ఈ ఆస్పత్రితో ఏడు జిల్లాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని మోదీ ఇక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బుందేల్‌ఖండి భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మహాకుంభ్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు మోదీ. మహాకుంభ్ యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కోట్లాదిమంది కుంభమేళాలో పుణ్యస్నానాలు చేశారన్నారు. కొందరు హిందూ ధర్మాన్ని అవమానించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు ''ఈ రోజుల్లో మతాన్ని ఎగతాళి చేసే నాయకుల గుంపు ఒకటి ఉంది" అని ప్రధాని అన్నారు. ''వారు హిందువుల విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు. వారు మన నమ్మకాలు, సంస్కృతి, దేవాలయాలపై దాడి చేస్తారు. మన పండుగలు, సంప్రదాయాలను దుర్వినియోగం చేస్తారు. జాగ్రత్తగా ఉండండి'' అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు 'ధీరేంద్ర శాస్త్రి ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ఐక్యత మంత్రాన్ని కూడా ఇస్తున్నారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించే బాధ్యత తీసుకున్నారు. ఇక నుంచి బాగేశ్వర్ ధామ్‌లో, భజన, ఆహారం, ఆరోగ్యకరమైన జీవితం, ఆశీర్వాదాలు లభిస్తాయి.




## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో అలరించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన టీమిండియా చాంపియన్స్ ట్రోఫీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. పాక్ విధించిన లక్ష్యాన్ని టీమిండియా 42.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఐసీసీ టోర్నీలో మరోసారి పాక్‌పై టీమిండియా ఎదురేలేదని నిరూపించింది. ఈ ఓటమితో పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా వైదొలిగినట్లే.

## ఇక కిక్కే కిక్కు..

**హైదరాబాద్, (నినాదం):**

ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దర ఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దర ఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీ లకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది. అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్‌అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టి లరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ ను ఆదేశించింది. ఈ మేరకు బెవరీస్ కార్పొరేషన్ తెలంగాణలో టీజీబీసీ ఎల్ నందు రిజిస్టర్ కాని కొత్త సప్లయిర్స్ కు అనుమతులు ఇవ్వడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకో నున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి, సరఫరా చేస్తున్న సప్లయిర్స్ ప్రస్తుతం ఉన్న పద్ధతుల్లోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.. తెలంగాణ బెవరీస్ కార్పొరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ.. కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

## ప్రజాసేవలో మేటి జెట్టి

ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడలలో నడిచిన ధీర వనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుద యం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహ స్వప్నం. భార తీయ రిపబ్లికన్ పార్టీ నాయకురా లిగా, అంబేద్కరు వాది గా, దళిత సంక్షేమ కర్తగా,సమాజ సేవకురా లిగా సుపరిచితులు. ఆమే జెట్టి ఈశ్వరీబాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరత రాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించ డానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్య కులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలోచించేది, మదన పడేది. ఉద్య మించకుండా, పోరాడ కుండా, ఆత్మగౌరవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమస్య లు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూమితో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరి ష్కారానికి ఆర్‌పీఐ నాయ కత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామ స్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణె లోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనా రాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీ బాయి కూతుర్ని తీసుకొని హైదరా బాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయోజ నులకు చదువు చెప్తానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు. భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించా రు. మెట్రిక్ పాసై పరోపకారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా వృత్తి జీవితం ప్రారంభిం చారు.. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బు తోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీ బాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడా నికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయు లయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్యక్రమా ల్లో పని చేశారు. 1951లో హైదరాబాదు – సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచి నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పా ట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్లస్థలాలను ఇప్పిం చారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిలరుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెను కటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూ ల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు. 1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈశ్వరీబాయి నిజామా బాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడి, షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో టి.ఎస్.సదాలక్ష్మి చేతిలో ఓడిపో యారు. 1967లో జరిగిన ఎన్నికల లో తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి దేవాదాయ శాఖమంత్రిగా పనిచేస్తున్న సదాలక్ష్మి పై విజయం సాధించారు. 1969లో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలి దశలో ఆమె చేసిన కృషి ప్రశంస నీయం. తెలంగాణ ఉద్యమం కోసం సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపిం చారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి సెపరేట్ తెలంగాణ పోరాట సమితి అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్యపై గెలిచి రెండవ సారి శాసన సభలో అడుగు పెట్టారు. ఆనాటి రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులలో తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, జి. శివయ్యల వరుసలో ఈశ్వరీబాయి కూర్చునే వారు. పది సంవత్సరాల పాటు శాసనసభలో ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమైన పాత్ర వహించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణను దళిత, బహుజన దృక్పథంతో అర్థం చేసుకొని పాలకు లను ప్రజా క్షేత్రంలో ప్రశ్నించిన ధీర వనిత ఈశ్వరీబాయి. తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాసమితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయ కులు పదవులకు ఆశపడి తెలం గాణ ఉద్యమానికి ద్రోహం చేశారు.

# నీరా కేఫ్ తొలగించం

**హైదరాబాద్, (నినాదం):**

హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో ఉన్న నీరా కేఫ్‌ను తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండించింది. ఈ మేరకు నీరా కేఫ్‌పై ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. నీరా కేఫ్‌ను మూసివేయాలనే ప్రతిపాదనలు తమకు లేవని స్పష్టం చేశారు. మొదటి నుంచి ఫుడ్ కోర్టులు కేఫ్‌లో భాగంగానే ఉన్నాయని తెలిపారు. నీరా కేఫ్‌ను తొలగించి అక్కడ హోటళ్లు ఏర్పా టుచేసే ప్రతిపాదనలు లేవని తేల్చిచెప్పారు. నీరా కేఫ్‌ను డాక్టర్ వినోద్ గౌడ్‌కు చెందిన మెస్సర్స్ తనీరా పామ్ ప్రొడక్ట్స్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తోందని తెలిపారు. నీరా కేఫ్ ఇప్పటికీ తన కార్యకలాపాలను కొనసాగిస్తోందని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

**నీరా ఆరోగ్యానికి మంచిది..** హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో సుమారు రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరాకేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాటిమొద్దులు, ఈత మొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇప్పటి వరకు కాంబోడియా, ఆఫ్రికా, ఇండోనేషియా, మలేషియా, శ్రీలంక వంటి దేశాల్లో నీరా ఉత్పత్తి అధికంగా ఉంది. హైదరాబాద్ నగరంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన నీరాకేఫ్ నగరజీవులకు కొత్త రుచులు అందిస్తోంది. పక్కనే హుస్సేన్‌సాగర్.. చిటపట చినుకులు పడుతూ ఉంటే.. వెచ్చగ గొంతులోకి నీరా దిగుతూ ఉంటే.. చెప్పలేని ఆ హాయి కోసం ఇక్కడికి ఎంతోమంది వచ్చి సేద తీరుతుంటారు.

**35 ఆస్తులు లీజుకు...** కాగా.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల వద్ద నిర్మించిన హోటళ్లు, రెస్టారెంట్లు, స్థలాలను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొదిస్తుంది. పర్యాటకాభివృద్ధి సంస్థకు చెందిన సుమారు 35 ఆస్తులను లీజుకు ఇవ్వనున్నారని విశ్వసనీయంగా తెలిసింది. పర్యాటక ప్రాంతాల్లో విశా లమైన ప్రదేశాల్లో, వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పర్యాటకా భివృద్ధి సంస్థ నిర్మించిన ఈ వసతి సదుపాయాల నిర్వహణ అను కున్నంత మెరుగ్గా లేదని.. సర్కారు భావిస్తోంది. పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యం, మనోహర దృశ్యాల దృష్ట్యా వస్తున్న సందర్శకులు.. అక్కడున్న వసతి కూడా బాగుందని భావిస్తే ఆ విషయం విస్తృత ప్రచా రంలోకి వచ్చే అవకాశాలున్నాయి. అది రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ పర్యాటకుల సంఖ్యను కూడా పెంచేందుకు ఉపకరిస్తుంది. ఇదే ఉద్దేశంతో పర్యాటక సంస్థ నడుపుతున్న పలు ఆస్తులను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు సర్కారు రంగం సిద్ధం చేసింది. సుమారు రూ.400 కోట్లకు పైగా పర్యాటక సంస్థకు లీజు బకాయిలు రావాల్సి ఉందని అంచనా. ఎప్పటికప్పుడు లీజు మొత్తాన్ని వసూలు చేయడానికి అవసరమైన యంత్రాంగం పర్యాటక సంస్థలో అందు బాటులో లేకపోవడంతో రూ.వందల కోట్ల మేర బకాయిలు పేరుకుపో యినట్టు ఆరోపణలున్నాయి. రాజకీయ సిఫారసులతో పర్యాటక సంస్థ ఆస్తుల లీజు దక్కించుకున్న కొందరు బడా బాబులు రూ. కోట్ల బకాయిలు చెల్లించకుండా ముఖం చాటేశారు.

### నీరా కేఫ్ రూపురేఖలు మార్చారు

నెక్లెస్ రోడ్డులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ను సుల్తాన్ బజార్‌లోని చాట్ భండార్‌లాగా మార్చారని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమె త్తారు. త్వరలోనే నీరా కేఫ్‌ను ఎత్తేస్తున్నారని వార్తలు వచ్చిన నేపథ్యంలో కేఫ్‌ను శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నీరా కేఫ్ రూపురేఖలు మార్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కేఫ్ ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న కులవృత్తులను పునరుద్ధ రణ చేసి.. కులవృత్తులను బాగుచేయాలని నాడు కేసీఆర్ ఆలోచన చేశారు. ఈ నేపథ్యంలో అంతరించిపోతున్న నీరాను అందుబాటులోకి తెచ్చి గౌడన్నలకు ఆసరాగా నిలవాలను కున్నాం. కల్లు, నీరాలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. నా జాతిలో ఉన్న అమృతం లాంటి నీరాను ప్రపంచానికి మరోసారి పరిచయం చేశాం. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ. 20 కోట్లతో దేశంలో ఎక్కడా లేనివిధంగా నీరా పాలసీ తీసుకొచ్చాం. ఆ పాలసీలో నీరాను గౌడ కులస్తులే అమ్మాలని నిర్ణయించామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.




# నీ జతలేక.. పిచ్చిది కాదా

- బార్డర్ దాటొచ్చిన టైగర్స్ • విడిపోయిన జంట పులులు
- తూర్పునొకటి పడమరనొకటి • తోడుకోసం ఫారెస్ట్ లో అన్వేషణ
- దరి చేరుతాయా? నది దాటుతాయా?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

నీ జత లేక పిచ్చిది కాదా...అనే సినిమా పాటను మనం వినే ఉంటాం...ఆ సినిమా పాట తరహాలోనే ఇక్కడ అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు ఆగమాగ మవుతున్నాయి. గత పది రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం అటవీశాఖ అధికారు లను, ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. రోజుకో చోట కన్పిస్తూ భయానక వాతావరణం సృష్టిఅంటు న్నది. ఇదిలా ఉండగా గోదావరినది సరిహద్దు ప్రాంతంలోని మంచిర్యాల జిల్లాలో సైతం మరో పులి సంచరిస్తున్నది. ఈ క్రమంలో తెలంగాణ_మహారాష్ట్ర గోదావరినది సరిహద్దు మహాదేవ్‌పూర్, కాటారం, కాళేశ్వరం అడవుల్లో సంచరిస్తున్న పులి తన జత కోసం తిరుగుతున్నట్లు తెలుస్తున్నది. చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర దండకారణ్యం నుంచి సరిహద్దులు దాటి వచ్చిన జంట పులులు తప్పిపోయి ఒకదాని కోసం ఒకటి తిరుగుతున్నట్లు అనుభవజ్ఞులు చెబుతున్నారు.

**13 రోజుల క్రితం...**

ఈ నెల 10న కాటారం మండలం నస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన ఓ పశువుల కాపరికి కన్పించిన పెద్దపులి మహాదేవ్‌పూర్ వైపు వెళ్తున్నట్లుగా అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటు తర్వాత మహాదేవ్‌పూర్ అడవుల్లో సైతం సంచరించినట్లు అటవీశాఖ అధికారులు అడుగులు గుర్తించారు. 13 రోజులుగా మహాదేవ్‌పూర్, కాటారం, కాళేశ్వరం అడవుల్లోనే పులి మకాం వేసింది. అయితే తాజాగా ఆదివారం మల్హర్ మండలం తాడిచర్ల కాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ ఆవుపై దాడి చేసి హతమార్చినట్లు గుర్తించారు.

**మంచిర్యాల జిల్లా అడవుల్లో..**

మంచిర్యాల జిల్లా బీమారం మండలం దాంపూర్ పరిసరాల్లో మరో పులి సంచరిస్తున్నట్లు అక్కడి అటవీశాఖ అధికారులు ప్రకటించారు. గత పది రోజులుగా ఆ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అక్కడి గ్రామాల ప్రజలు అధికారులకు సమాచారం ఇవ్వగా పులి పాదముద్రలను గుర్తించారు. రెండు రోజుల క్రితం దాంపూర్ ప్రాంతంలో ఓ ఆవును చంపి తిన్న ఆనవాళ్లను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. శుక్రవారం నాడు కాళేశ్వరం అడవుల్లో పలుగులకు చెందిన ఎద్దుపై దాడి చేసి చంపేసింది.



**జంటగా వచ్చి విడిపోయి...**

రాష్ట్ర సరిహద్దులు దాటి వచ్చిన జంట పెద్ద పులులు ఈ ప్రాంతంలో విడిపోయినట్లుగా తెలుస్తోంది. నస్తూర్ పల్లి నుంచి మహదేవ్‌పూర్ అడవుల్లోకి ఒకటి ప్రవేశిస్తే మరొకటి నస్తూర్ పల్లి నుంచి భీమారం మండల పరిసరాల్లోకి వెళ్లినట్లు ఆనవాళ్లు కన్పిస్తున్నాయి. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంచరిస్తున్నది మగ పులిగా, దాంపూర్ అడవుల్లో మకాం వేసింది ఆడపులిగా అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. తోడు కోసమే పులుల ఆగమాగంజంటగా వచ్చి విడి పోయిన జంట పులుగు మళ్లీ జత కోసం ఆయా ప్రాంతంలో ఆగమాగం అవుతున్నట్లుగా అధికారులు అనుమానిస్తు న్నారు. ఆడ పులి కోసమే మగ పులి ఈ ప్రాంతంలో తచ్చాడు తుందని, జత కట్టే సమయం కావడంతోనే రెండు పులులు నది దాటి వచ్చి ఉంటాయని అటవీశాఖ అధికారులు చెబుతు న్నారు. విడిపోయిన పులులు మళ్లీ కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, ఈ క్రమంలోనే రోజుకోచోట కన్పిస్తుందని అధికారులు తెలిపారు.

**దరి చేరుతాయా?....**

రెండు పులుల మధ్య దూరం సుమారు 30కిలో మీటర్లు ఉందని, ఒకటి దాంపూర్ మరొకటి నస్తూర్‌పల్లిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మగపులి మొదట కన్పించిన నస్తూర్‌పల్లికే వాసన పసిగట్టుతూ వెళ్లినట్లు ఆనవాళ్లు లభిం చాయని అధికారులు చెబుతున్నారు. అయితే దాంపూర్‌లో ఉన్న ఆడపులి కదలికలు తెలియలేదని, ఆ పులి వాసనతో ఇటు వస్తే రెండు కలిసే అవకాశాలు ఉన్నాయని అధికారులు అభిప్రాయాలు వ్యక్తం చేయడం కొసమెరుపు. అయితే వాసనతో రెండు జతగా కలుస్తాయా లేక మగ పులి వచ్చిన తోవనే సరిహద్దులు దాటి వెళ్లిపోతుందా వేచి చూడాల్సిందే.

## బర్డ్ ఫ్లూ భయం వద్దూ

**హైదరాబాద్, (నినాదం):**

కోళ్ల పరిశ్రమదారులను తీవ్ర నష్టాల పాలుచేస్తూ.. ప్రజలను చికెన్ తినకుండా భయపెడుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ దెబ్బకు తెలుగు రాష్ట్రాలలో చికెన్ అమ్మకాలుఆకాశం నుంచి నేలకు పడిపోయినట్ల య్యాయి. ఇదే సమయంలో మటన్ కేజీ ధర ఏకంగా రూ.1100కు చేరుకుంది. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్, గుడ్ల అమ్మకాలు పడిపోవ డంతో ప్రజల్లో చికెన్ పట్ల నెలకొన్న భయాలు పోగొట్టేందుకు కోళ్ల పరిశ్రమల యజమానులు ఉచితంగా చికెన్ పంపిణీ చేస్తున్నారు. ఎక్కడికక్కడా తమ ప్రాంతాల్లో ఫ్రీ చికెన్ మేళాలు నిర్వహిస్తున్నారు. అదేంటోగాని ఫ్రీగా తినేందుకు భయపడని జనం చికెన్ కొనుగోలు చేసేందుకు మాత్రం వెనుకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనంలో చికెన్ పట్ల భయాన్ని పోగొట్టేందుకు పౌల్ట్రీ బ్రీడర్స్ కోఆర్డీ నేషన్ అసోసియేషన్ పత్రికల్లో, ప్రసార సాధనాల్లో కీలక ప్రకటన జారీ చేసింది. చికెన్ తినడం సురక్షితం అంటూ ప్రకటన విడుదల చేసింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం 70 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండటంతో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నా చనిపోతుందని స్పష్టం చేసింది. మన భారత దేశంలో 100డి గ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలోనే చికెన్, గుడ్లు వండుతా రని..అందువల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని...నిర్భయంగా చికెన్ ప్రియులు చికెన్, గుడ్లు తినవచ్చని పేర్కొంది. మరి డబ్ల్యుహెచ్ వో ప్రమాణాలను ఉటంకిస్తూ చికెన్ తినడం సురక్షితమని స్పష్టమవు తున్నందునా..ఇక చికెన్ తినడంలో సందేహాలు ఎందుకంటున్నారు చికెన్ ప్రియులు. మీరు కూడా ఈ ప్రకటనను విశ్వసిస్తే నిర్భయంగా చికెన్ తినవచ్చు మరి. ఇంకెందుకు ఆలస్యం..ఇప్పుడే చికెన్ ధరలు బాగా దిగివచ్చాయి...వెళ్లి చౌకగా చికెన్ కొనుగోలు చేసి వండుకుని తినండంటున్నారు పౌల్ట్రీ అసోసియేషన్స్. బర్డ్ ఫ్లూ భయాలు... బర్డ్ ఫ్లూ ఎక్కువగా కోళ్లు, టర్కీ కోళ్లు, బాతులకు వస్తుంది. ఈ వ్యాధి రావడానికి కారణం ఇన్‌ఫ్లూయెంజా ఏ వైరస్‌లు. వీటిలో చాలా రకాలున్నాయి. కామన్‌గా H5N1, H7N9, H5N8 స్ట్రెయిన్ల వల్ల వ్యాధి రాగలదు. కొన్ని స్ట్రెయిన్లు మనుషులకు కూడా సోగల గవు. బర్డ్ ఫ్లూ వ్యాధి మనుషులకు కూడా సోకే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి సోకిన ప్రాంతంలో.. కోళ్లు తిరిగిన ప్రదేశాల్లో ఏవైనా వస్తువుల్ని ముట్టుకుంటే.. అప్పుడు కూడా మనుషులకు ఇది సోకే ప్రమాదం ఉంటుంది. కోళ్ల వ్యర్థాల నుంచి గాలిలో వైరస్ విస్తరించ వచ్చు. మనుషులకు ఈ వ్యాధి అరుదుగా సోకుతోంది. బర్డ్ ఫ్లూ మనుషులకు సోకితే జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు, తలనొప్పి, కళ్లలో ఇన్ఫెక్షన్ వస్తుంది. వ్యాధి తీవ్రం అయితే, ఊపిరి తిత్తులు నీటితో నిండిపోయి నిమోనియా వస్తుంది, ఊపిరి సరిగా తీసుకోలేరు. బ్రెయిన్, ఊపిరి తిత్తులు దెబ్బతినవచ్చు..అరుదుగా మరణాలు కూడా సంభవించవచ్చు. కోడిని సరిగా ఉడకబెట్టకపో యినా, కోడి గుడ్లను సరిగా వండకపోయినా వైరస్ మనుషులకు సోకే ప్రమాదం ఉంటుంది. వైరస్ చనిపోవాలంటే.. కనీసం 70 డిగ్రీలకు పైగా సెల్సియస్‌లో వండాలంటున్నారు నిపుణులు.

# ఉద్యోగాలను ఉద్యమంగా భావించిన న్యాయపతి దంపతులు

న్యాయపతి రాఘవరావు... ఈ పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచా రిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వ హించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు. పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహం తో ఎదిరి చూసే వారు. ప్రోగ్రాం ప్రారంభం అయిందంటే శ్రద్ధగా రెడియోలకే అతుక్కు పోయే వారు. న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్ధుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13 న ఒరిస్సాలోని బరంపురం లో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరం లోని మహారాజ కళాశాల లో డిగ్రీ పూర్తి చేసారు. 1934 లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమ తులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి. డిగ్రీ అయ్యాక, మద్రాసు లో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి , ఆకాశవాణి లో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రా మాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవ రావు "రేడియో అన్నయ్య" గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవి డుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్. పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు. ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాల బాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కను గుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపె ట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలి గింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం. రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏను గొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రాముా సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవి ష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు. రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రిక ను ప్రచురించడం. అంతవరకూ పిల్లల కంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది. రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఆ ఉద్యోగులందరికీ గుడ్‌న్యూస్



**అమరావతి, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** రిజిస్ట్రేషన్ల శాఖకు వీలైనంత త్వరగా కొత్త బిల్డింగుల నిర్మించి ఇస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. (ఆదివారం) ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్ల అసోసియేషన్, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ ఉద్యోగుల సంఘం సంయుక్త సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ పాల్గొని డైరీ ఆవిష్కరించారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసినందుకు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఉద్యోగులు కృతజ్ఞతలు తెపారు. ప్రజలతో మమేకమై మంచి సేవలు అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఉద్యోగులను మంత్రి అనగాని సత్య ప్రసాద్ కోరారు. ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసే విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తానని మంత్రి అనగాని సత్య ప్రసాద్ హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని, ఆ పోస్టులను సచివాలయ సిబ్బందితో భర్తీ చేయిస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయ సంఘాలతో ఎమ్మెల్సీ అభ్యర్థి భేటీ..



**గుంటూరు, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు తనకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కృష్ణా – గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆలపాటి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ.. విద్యా వ్యాప్తి కోసం ఎటువంటి అదనపు పనులు లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి డీఎస్సీ ప్రకటించారని గుర్తు చేశారు. దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ స్కూల్‌లో ఖాళీలు ఉన్నాయో.. వాటి ఆధారంగా ఉద్యోగాలను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయ లేదని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వంతో ఉపాధ్యాయులు సమస్యలపై పోరాడకుండా లాలూచీ పడ్డారని ఆరోపించారు.

## ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర



**శ్రీకాకుళం, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. జగన్ అహంకారం లెక్కలేనితనం కారణంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆ పార్టీ ధోరణిలో ఇంకా మార్పు రావటం లేదని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శలు చేశారు. ఇవాళ(ఆదివారం) స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల నాయకుడని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎర్రన్న పనిచేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. వైసీపీని ప్రజలు మర్చిపోయారు...కాబట్టే ఏదో ఒక హంగామా చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై వైసీపీ పోరాటం చేయటం లేదని అన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మను గెలిపించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికు ఎన్నికల కోడ్ తెలియదా అని ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.

## ఎర్రన్నాయుడు తిరుగులేని నాయకుడు

- సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ నేత దివంగత కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని కొనియాడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్న తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

**ఎర్రన్న ఘాట్‌ను సందర్శించిన మంత్రులు**

కాగా శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, నిమ్మాడలోని దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఘాట్‌ను ఎర్రన్న తనయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు (ఎర్రన్నాయుడు సోదరుడు) ఆదివారం (ఈనెల 16న) సందర్శించారు. ఆదివారం (23న) ఎర్రన్నాయుడు జయంతి వేడుకల నిర్వహణపై ఆయన సోదరులు కింజరాపు ప్రభాకర్, హరివరప్రసాద్‌లతో చర్చించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు సమాధి వద్ద ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.

## జగన్ ఎక్కడికి వెళ్ళినా జెడ్‌ప్లస్ భద్రత కల్పించాలి

- వైవీ సుబ్బారెడ్డి



**ప్రకాశం జిల్లా, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఆయన ప్రకాశంలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి కక్ష సాధింపులకు పాల్పడుతోందని, రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. గిట్టుబాటు ధర లేక రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని, మిర్చి రైతుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు.

**న్యాయపోరాటం చేస్తాం..**

గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లిన జగన్‌కు భద్రత ఇవ్వకుండా హానికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వైవి సుబ్బారెడ్డి ఆరోపించారు. దీనిపై కేంద్రం దృష్టి తీసుకువెళ్ళి న్యాయపోరాటం చేస్తామన్నారు. వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్ళినా జెడ్ ప్లస్ భద్రత కల్పించాలన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని, రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి కాబట్టే అసెంబ్లీకి వెళ్ళాలని జగన్ నిర్ణయించారని.. ఎవరికో భయపడి అసెంబ్లీకి రావడంలేదని వైవి సుబ్బారెడ్డి అన్నారు. కాగా ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే శాసనసభ సమావేశాలకు హాజరవుతానని ఇన్నాళ్లూ భీష్మించిన వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ ఎట్టకేలకు మెట్టు దిగారు. సోమవారం నుంచి మొదలవుతున్న 2025-26 వార్షిక బడ్జెట్ సమావేశాలకు తన ఎమ్మెల్యేలతో కలిసి ఆయన హాజరు కానున్నారు. తొలిరోజు సభలో జరిగే గవర్నర్ ప్రసంగానికి వీరంతా హాజరవ్వనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ పార్టీకి 11 సీట్లు లభించిన విషయం తెలిసిందే. దానివల్ల ప్రతిపక్ష హోదాను జగన్ కోల్పోయారు. అయినా, విపక్ష హోదా కోసం ఇన్నాళ్లుగా ఆయన వాదిస్తూనే ఉన్నారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి, అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచీ జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లడంలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో తాను వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వంపై సంధించే ప్రశ్నలకు .. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని ఇటీవల జగన్ హూంకరించారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిబంధనల ప్రకారం వరుసగా అరవై రోజులు ఏ కారణం లేకుండా, సమాచారం ఇవ్వకుండా నిరవధికంగా సభకు గైర్హాజరు అయితే సభ్యుల సభ్యత్వం రద్దవుతుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అధికారికంగానే స్పష్టం చేశారు. శాసనసభకు హాజరుకాకపోతే .. సభ్యత్వం రద్దయితే .. ఉప ఎన్నికలను ఎదుర్కోనాల్సి వస్తుందని జగన్ భావించారోఏమోగానీ... అనూహ్యంగా వెనక్కి తగ్గారు.

## వందల ఫోన్లు రికవరీ : సీపీ రాజశేఖర బాబు

**విజయవాడ, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** నగర పోలీసులు భారీగా మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. పోగొట్టుకున్న, దొంగిలించబడిన ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి వాటి యజమానులకు అందజేశారు. సుమారు రూ.50 లక్షల విలువైన 420 మొబైల్స్‌ను రికవరీ చేశారు పోలీసులు. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు తెలిపారు. అలా ఫిర్యాదు చేస్తే సాంకేతికత ఆధారంగా పోయినా లేదా దొంగిలించబడిన ఫోన్‌ను వెంటనే గుర్తించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖర బాబు మాట్లాడుతూ.."ఫోన్‌పైనే నేడు ప్రతి మనిషి జీవితం ఆధారపడి ఉంది. బ్యాంకు లావాదేవీలు, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఫోన్?తోనే ముడిపడి ఉన్నాయి. అలాంటి మొబైల్ అపహరణకు గురైనా లేదా పోయినా వెంటనే సమాచారం ఇవ్వాలి. మేము ఏ ఫోన్ ఎక్కడ ఉందో సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తిస్తాం. గతంలోనూ ఇదే విధంగా వేల చరవాణులు గుర్తించి బాధితులకు అందించాం. మరికొన్ని మొబైల్స్ ఇంకా గుర్తించాల్సి ఉంది. త్వరలోనే వాటినీ స్వాధీనం చేసుకుంటాం. ఇటీవల ఇన్వెస్ట్మెంట్ మోసాలు ఎక్కువగా పెరిగిపోయాయి. తక్కువ పెట్టుబడి అధిక లాభాల పేరుతో అమాయకులను ప్రలోభ పెడుతున్నారు. ఆశతో పెట్టి ఎవ్వరూ డబ్బులు పోగొట్టుకోవద్దు. మీరు తొలుత కట్టే రూ.10 వేలకు రూ.30 వేలు తిరిగి చెల్లించి నమ్మకం కలిగిస్తారు. ఆ తర్వాత వేలు, లక్షలు మీ ఖాతాల నుంచి దోచేస్తారు. ప్రజలు ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలి. రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి. అలాగే సేఫ్టీ కల్చర్‌నూ అలవరచుకోవాలి. విజయవాడలో సురక్ష కమిటీలు బాగా పని చేస్తున్నాయి. కృష్ణలంక సీఐ నాగరాజు ఆధ్వర్యంలో కెమెరాలు పెట్టి సురక్ష కమిటీల ద్వారా కేసులు ఛేదించారు. నగరవ్యాప్తంగా 1,260 కెమెరాలు పెట్టాం. మార్చిలోనూ ఓ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. అపార్ట్మెంట్ల వద్ద లోపల, బయట సీసీ కెమెరాలు ఉండాలి. బైక్ దొంగిలిస్తే వెంటనే తెలిసేలా సాంకేతికత అందుబాటులోకి తెస్తున్నాం. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించండి. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడపండి. మీ కుటుంబాలకు మీరే ఆసరా, అండ, దండ అని గుర్తుంచుకోండి" అని చెప్పారు.

## రాష్ట్రంలో రెండే రెండు పథకాలు అమలు అవుతున్నాయి

- వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి కురసాల కన్న బాబు



**విశాఖ, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** రీజినల్ కోఆర్డినేటర్‌గా తనను నియమించి నందుకు వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి కురసాల కన్న బాబు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.... వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అంతా ఒక టీమ్ వర్క్‌గా పనిచేయాలని పిలుపిచ్చారు. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించి విశాఖ యువత రోడ్డు ఎక్కితే... రాష్ట్రం అంతా ఈ సమస్య తీవ్రత తెల్సిందని అన్నారు. అసలైన యువగళం ఎలా ఉంటుందో... పాలకులకు తెలిసిందన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన పోరాడుతుందని కన్నబాబు స్పస్టం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు మడత పెట్టి బీరువాలో పెట్టేశారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు పథకాలు అమలు అవుతున్నాయని, అవి చంద్రన్న పగ, దగా పథకాలు మాత్రమేనని అన్నారు. త్వరలోనే ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన చేస్తానని.. జనసేన పార్టీని ఉద్దేశించి కన్నబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగన్ సైన్యంలా ముందుకు కదులుతామని... మాది జగన్ సేన అని, రాష్ట్రంలో ఉన్న అన్ని సేనల కంటే జగన్ సేన చాలా బలమైనదని అన్నారు. పార్టీకి కీలక నేతలు రాజీనామాపై స్పందించిన ఆయన... పార్టీని కొంతమంది విడిచిపెట్టడం, మరి కొంతమంది రావడం రాజకీయాలలో సర్వసాధారణమని అన్నారు. వెళ్లిన వారు వెనక్కి వస్తారని...కొత్తగా ఎవరూ వెళ్లరని కన్నబాబు స్పష్టం చేశారు.

## జనసేన శాసన సభా పక్ష సమావేశంలో కీలక నిర్ణయం



**అమరావతి, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం మొదలైంది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలను జనసేన ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం చట్టసభల్లో తన అనుభవాలను సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్‌తోపాటు కందుల దుర్గేష్.. తోటి ఎమ్మెల్యేలతో పంచుకున్నారు. బడ్జెట్ సమావేశాలు జనవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు.. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనున్నారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పిబ్రవరి 28వ తేదీన సభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పట్టనున్నారు. అసలు అయితే ఈ బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొలుత భావించింది కానీ.. అనివార్య కారణాల వల్ల ఈ బడ్జెట్‌ను నాలుగు రోజుల ముందుకు జరిపింది. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు ఎలా మసులుకోవాలనే అంశంపై పార్టీ సీనియర్లతో.. కొత్తగా ఎన్నికైన జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. ఆయనతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా సభను తరలి రానున్నారు. రేపటి నుంచి 47వ శాసన మండలి, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా నిర్వహించారు. గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు పాసులు జారీ చేయడం లేదని స్పష్టం చేశారు. వారికి ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశం ఉండదని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులను శాసనసభ ప్రాంగణంలోకి అనుమతించరని చెప్పారు. అందుకోసం వచ్చే వారు... సీఎంవోలనే భేటీ కావాల్సి ఉంటుందని సూచించారు. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అలాగే పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా అందరికీ వారు విజ్ఞప్తి చేశారు. సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి ఈ సందర్భంగా స్పీకర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**విజయవాడ, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడారు. మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు .. కూటమి ప్రభుత్వం గఫ్ఫాలు కొడుతుందని వైఎస్ షర్మిల చెప్పారు. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం .. లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారని వాపోయారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారని చెప్పారు. నిజంగా రాష్ట్ర రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.26 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా.. ధరల స్థిరీకరణ నిధిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతు విలవిల లాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని వైఎస్ షర్మిల అన్నారు. గిట్టుబాటు ధర, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. మార్కెట్‌లో కేజీ టమాట రూ.15లు పలుకుతుంటే .. రైతుకు కిలో రూ. 3 నుంచి రూ. 4లు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చోట రూ. 50 వేలు కూడా ఆదాయం లేదంటే .. టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## అసెంబ్లీకి జగన్ రెడ్డి..

- అధికార పక్షం సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి అంటే.. సోమవారం నుంచి ఈ సమావేశాలు ప్రారంభమవుతోన్నాయి. అయితే ఈ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని వైసీపీ నిర్ణయించింది. ఎమ్మెల్యే జగన్.. తన సభ్యులతో కలిసి సభకు వస్తోంది ప్రజా సమస్యలపై చర్చకు కాదు.. సభలో సభ్యత్వాన్ని కాపాడుకోవడానికి అంటూ అధికార పక్షం ఎద్దేవా చేస్తోంది. 60 రోజులు వరుస పని దినాల్లో అసెంబ్లీకి హాజరు కాకుంటే.. సభలో సభ్యత్వాన్ని రద్దు చేసే హక్కు ఉందంటూ నిబంధనలను అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఇప్పటికే ప్రకటించారు. ఆ క్రమంలో ఆర్టికల్ 101 క్లాజ్ 4 ప్రకారం వరుసగా 60 రోజులు సభకు రాకుంటే.. సభ్యత్వం రద్దు చేయొచ్చుంటూ నిబంధన చెబుతోందని వారు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు అధికార టీడీపీ సభ్యులు అందరూ ఈసారి నేరుగా సభకు వచ్చే అవకాశముందని సమాచారం. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఈ సారి వెంకటపాలెంలోని వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా నివాళులు అర్పించే కార్యక్రమంపై తీవ్ర సంగ్ధిద్దత నెలకొంది. అయితే సోమవారం ఉదయం 9.45 గంటలకు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి చేరుకోనున్నారు. ఉభయసభల నుద్దేశించి గవర్నర్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ అనంతరం సీఎం చంద్రబాబు ఆయనకు స్వయంగా స్వాగతం పలకనున్నారు. సీఎంతో పాటు శాసన మండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ సైతం గవర్నర్‌కు అసెంబ్లీ వద్ద స్వాగతం పలక నున్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సందేశం చదివి వినిపించనున్నారు. అనంతరం ఏపీ అసెంబ్లీ వాయిదా పడనుంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మార్చి 28వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు..




వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక అసలు అయితే రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన సభలో ప్రవేశపెట్టాలంటూ గతంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఫిబ్రవరి 28వ తేదీనే సభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అసెంబ్లీకి వస్తున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలు అన్నింటికి హాజరవుతారా? లేకుంటే.. తొలి రోజు వచ్చి.. అటెండెన్స్ వేయించుకొని వెళ్లి పోతారా అనేది సందేహమనే ఓ చర్చ సైతం సాగుతోంది. ఎందుకంటే.. ప్రతిపక్ష హోదా నాయకుడిగా తనకు హోదా కేటాయిస్తానే అసెంబ్లీకి హాజరవుతానంటూ గతంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడికి వైఎస్ జగన్ లేఖ రాశారు. సభలో సంఖ్య బలం లేకుంటే.. అలా ఇవ్వడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును మాజీ సీఎం వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో విచారణలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. మరోవైపు.. రేపటి నుంచి 47వ శాసన మండలి, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా నిర్వహించారు. గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## శభాష్ పోలీస్..

- నడుస్తూనే కుప్పకూలిన వ్యక్తి..
- సీపీఆర్ చేసి ప్రాణాలు నిలిపిన పోలీసులు

**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్) :** ఇటీవల ఎవరికి ఎప్పుడు ఎందుకు గుండెపోటు వస్తుందో చెప్పలేని పరిస్థితులు ఉన్నాయి. ఇలా చాలా మంది తమ నిండు ప్రాణాలు కోల్పోతున్నారు. మధ్య వయసు వారి నుంచి చిన్న పిల్లల వరకు.. కళ్ల ముందే కుప్పకూలిపోతూ క్షణాల్లో ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటనలెన్నో మన ముందు కనిపిస్తున్నాయి. ఇలాంటి విపత్కర ఘటనలు ఎదురైన సమయంలో.. సీపీఆర్ చేసి ఆఖరి క్షణాల్లోనూ వారి ప్రాణాలను కాపాడవచ్చనే విషయాన్ని ప్రజలకు ప్రభుత్వాలు, పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు, ఇలాంటి సమయంలోనే పోలీసుల సమయస్ఫూర్తితో సీపీఆర్ చేసి ఓ నిండు ప్రాణాన్ని బతికించారు ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో స్పృహ తప్పి పడిపోయిన ఆర్టీసీ డ్రైవర్‌కు సీపీఆర్ చేసి పోలీసులు ప్రాణం కాపాడారు. నందిగామ అశోక్ నగర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రమేష్ డ్యూటీకి బయలుదేరారు. అయితే రోడ్డుపై నడుస్తుండగా ఆకస్మాత్తుగా రమేష్ స్పృహ కోల్పోయి కిందపడిపోయాడు. 112కి కాల్ చేయడంతో పోలీసులు వెంటనే స్పందించారు. సంఘటన స్థలానికి కానిస్టేబుల్ సంతోష్, పుల్లారావు చేరుకున్నారు. స్పృహ కోల్పోయిన రమేష్‌కు పోలీసులు సీపీఆర్ చేశారు. అనంతరం నందిగామ ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. ఎంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులను పలువురు అభినందించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** 10వ తరగతి విద్యార్థులు 21 సవంత్సరాలు తర్వాత అదే పాఠశాలలో కలుసుకున్నారు ఆ రోజు తమకు పాటలు చెప్పిన గురువులను సత్కరించారు. అప్పటి రోజులను గుర్తుచేస్కుంటూ ఆదివారం ఉల్లాసంగా గడిపారు 20 సంవత్సరాలు తర్వాత కూడా అప్పటి గురువులను మర్చిపోకుండా తమ అనుభవాలను పంచుకున్నారు ఇలాంటి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వల్ల ఉపాధ్యాయులు ఆయుష్షు ఇంకా పరిగినట్టు ఉంటుంది అని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఆనంద రావు, విజయ మెర్సీ, రజిని, వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, నరసింహారావు, శ్యామ్, కరుణకుమారి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థల గుర్తింపు రద్దయ్యేవరకు దశల వారీ కార్యక్రమాలకు పిలుపు

- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు




**ఖమ్మం, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పిడిఎస్‌యూ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యోగా నందిని విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మార్కులు, ర్యాంకుల పేరుతో విద్యార్థుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఒత్తిడికి గురి చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ప్రత్యక్షంగా విద్యార్థుల చావులకు కారణమవుతున్నారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ జిల్లా విద్యాధికారులు, ఇంటర్మీడియట్ బోర్డు కనీసం శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే డబ్బులకు లాలుచపడి విద్యార్థుల మరణాలకు ప్రభుత్వాలు కూడా కారణమవుతున్నాయి. ఒక కళాశాల పేరుతో పర్మిషన్ తీసుకుని 4 లేదా 5 బ్రాంచ్ లను అక్రమ పద్ధతుల్లో తెరిచి ఇంటర్మీడియట్ బోర్డ్ నామ్స్‌ను పాటించకుండా, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నాణ్యమైన భోజనాన్ని కూడా అందించకుండా విద్యాబోధనలను నిర్వహిస్తున్నారు. సంస్థ ఎదుగుదల, పేరు కోసం విద్యార్థులను క్లాస్ రూములలో అవమానకరంగా మాట్లాడడం, విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టకపోతే విద్యార్థులను భయభంత్రులకు గురి చేయడం జరుగుతున్న డిఐఈఓ పట్టించుకోకపోవడం జరుగుతోంది. ఈ సంస్థలో మరణించిన విద్యార్థుల మృతి పట్ల న్యాయ విచారణ జరిపించి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలు రద్దయేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్టును కేటాయించాలని, డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ గాంధీ, సాగర్, కిరణ్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం



**చేవెళ్ల, ఫిబ్రవరి23(నినాదం న్యూస్):** శ్రీ భువనేశ్వరి సహితి మల్లికార్జున స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి బిజెపి యువ నాయకులు డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఆదివారం చెవుల మండలం మల్కాపూర్ గ్రామంలోని శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. చేవెళ్ల మండలం మాల్కాపూర్ గ్రామం లోని శ్రీ భువనేశ్వరి సహిత మల్లికార్జున స్వామీ వారి దేవలయం నిర్మాణం కొరకు 1 లక్ష 1 వేయిల రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అతేల్లి అనంత్ రెడ్డి, మండల నాయకులు శర్వలింగం ఆంజనేయులు గౌడ్, ఇంద్రసేన రెడ్డి, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, అదెట్ల శ్రీనివాస్ చేగూరి ప్రవీణ్ రెడ్డి, అల్లడా అభిషేక్ రెడ్డి, జయసింహ అఖిల్, సందీప్, ఆనంద్ శ్రీతం నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్ శివ రెడ్డి ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## మోసం చేసిన ఆ పార్టీకి ఓటు వేద్దామా.?

- ఎంపీ ఈటల

**సంగారెడ్డి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఈటల మాట్లాడారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ.. అడ్రస్ లేని ఫేక్ పేపర్లు, సోషల్ మీడియాలో అనేక రకాల విషప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. టీచర్లు, గ్రాడ్యుయేట్లు చాలా విజ్ఞులు కాబట్టి అలాంటి కుట్రలు, విషయ ప్రచారాలు, ఫేక్ వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. ధీరుడు ఎప్పుడు బరిగీసి కొట్లాడుతారని, సత్తా లేనివారు మాత్రమే ఫేక్ వార్తలు ప్రచారం చేస్తారని ఫైర్ అయ్యారు. గత నెల రోజులుగా సీరియస్‌గా బీజేపీ ప్రచారం చేస్తోందని, అందరూ ఇన్వాల్వ్ అయి సమన్వయంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారని తెలిపారు. దీన్ని చూసి ఓర్వలేక, ఎట్లైనా చేసి ఓడగొట్టాలని డబ్బులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారు.. నాయకులను కించపరిచారు.. అంటూ విష ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. మోడీ నాయకత్వంలో 2024- 25 లో నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. స్టార్ట్ అప్‌ల కోసం పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని వెల్లడించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తే.. కాంగ్రెస్ పార్టీ కేవలం మాటలు చెప్తుందని, అబద్ధాలాడి కాలం గడుపుతుందని విమర్శించారు. బీజేపీ కమిట్మెంట్‌తో పనిచేస్తుందనీ తెలిపారు. టీచర్ల విషయంలో 317 జీవోను, జరిగిన అక్రమాలను సవరిస్తాను చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు సవరించ లేదన్నారు. పెండింగ్‌లో ఐదు డీఏలు, ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా 15 నెలలుగా అందడం లేదన్నారు. చివరికి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. హెల్త్ కార్డులు ఇతర సమస్యల గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదని, మోసం చేసిన పార్టీకి ఓటు వేద్దామా అని ప్రశ్నించారు. పోరాటం చేయగలిగిన సత్తా ఉన్న బీజేపీకి ఓటు వేద్దామా ఆలోచించాలని సూచించారు. ఈ సర్కార్ అంకుశం పట్టుకుంటే తప్ప సమస్యలు పరిష్కారం చేసేలా లేదని, పోరాటం చేసి మీ సమస్యలను పరిష్కరించే బీజేపీకి అండగా ఉండాలని కోరారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

- పాస్‌బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది
- అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..?
- అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయం
- విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు




**ఖమ్మం, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్‌ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలో మోసపోయాను

- నరేందర్ రెడ్డి ఓటమి లక్ష్యంగా పని చేస్తాను
- మాజీ డీఎస్పీ మదనం గంగాధర్




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్ ) :** కాంగ్రెస్ పన్నిన కుట్రలో మోసపోయానని, కాంగ్రెస్ ప్రభుత్వం తనను మోసం చేసిందని మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ మాట్లాడుతూ..ఒక్కనిగా వచ్చి నా జీవిత నేపథ్యాన్ని, కుటుంబ నేపథ్యాన్ని చూపెట్టి మీ అందరీ ముందు మీ అందరి ఆదరాభిమానాలను గెలుచుకోవాలని అనుకున్న కానీ ఇలా కుట్రలో బలి అవుతానని అనుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. భయపడి, వెనక్కి తగ్గి వ్యక్తిని కాదని కానీ నాపై అభిమానం పెంచుకొని, ఆదరణ చూపిన జనాలను చూస్తుంటే భాద అనిపిస్తుందన్నారు. సంచార జీవితం గడిపిన నాకు కుటుంబంలో ధైర్యమే కనిపించింది తప్ప, భయం ఎక్కడ లేదని అన్నారు. ఐదు నెలల పాటు ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళానని. నన్ను అభిమానించిన ప్రతి ఒక్క మేధావికి, సమాజంలోని నిరుద్యోగులకు, పట్టభద్రులు క్షమించాలని కోరారు. ఇండిపెండెంట్ గా దూసుకు పోతున్న నాకు పట్టభద్రుల డిమాండ్ కోసం కాంగ్రెస్ పార్టీ తో కలిస్తే మేనిఫెస్టో సులువు అవుతుందని అనుకోవడం జరిగిందని, ముఖ్య మంత్రి పిలిచినప్పుడు, ఒక వ్యవస్థలో పని చేసిన వ్యక్తిగా నేను వెళ్ళానని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నా ప్రమేయం లేకుండానే పార్టీ కండువా కప్పి, సోషల్ మీడియాలో కాంగ్రెస్ లో చేరినట్లు ప్రచారం చేయడంతో అవాక్కయ్యనని, నాకు ఫోన్ ద్వారా మేసేజ్ వచ్చింది చూసుకుని షోక్ కు గురయ్యానని అన్నారు. అనంతరం మేలుకొని నాతో పాటు ఉన్న మిత్రులతో చర్చించగా కాంగ్రెస్ లో మేనిఫెస్టో ను అమలు చేస్తామని ముఖ్య మంత్రి సమక్షంలో ప్రెస్ మీట్ పెట్టి నన్ను పరిచయం చేసి పట్టభద్రులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో సరే నని ఒప్పుకున్నామన్నారు. విత్ డ్రా చేసుకొని రావాలని సూచించడంతో విత్ డ్రా చేసుకున్న తర్వాత ఫోన్లో సంప్రదిస్తే ఎలాంటి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టించుకోకపోవడం కలచి వేసిందన్నారు. మోస పోయానని తెలుసుకున్నామని, నాకు ఓటు వేద్దామని అనుకున్న వారికి దీంతో న్యాయం జరుగుతుందని అనుకున్నామని కానీ అందుకు విరుద్ధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. నా అనుమతి లేకుండానే నా సమ్మతి లేకుండానే పార్టీ కండువా కప్పడం జరిగిందన్నారు. నాకు ఓటు వేయాలని అనుకున్నారో వారిని క్షమించమని అడుగున్నమన్నారు. నన్ను వంచించిన వారికి ఓటు వేయొద్దన్ని నిర్ణయం తీసుకున్నామని, అర్హులకు ఓటు వేయాలని అనుకుంటున్నామన్నారు. భారతీయ కార్మిక సంఘాల సమైక్య జాతీయ అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్ రావు మాట్లాడుతూ సంచార జీవితంతో ప్రారంభించి సంచలనం సృష్టించేలా ప్రచారం చేసిన మదనం గంగాధర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదన్నారు. ఇంటెలిజెన్స్‌తో ద్వారా సమాచారం తెలుసుకొని పిలిపించి నమ్మక ద్రోహం చేశారని అన్నారు. సారీ గంగాధర్ అంటూ కండువా కప్పి ఫొటోస్ తీసి సోషల్ మీడియాలో వాట్సాప్ లలో పంపించడం జరిగిందని, నిన్ను పార్టీ గుర్తించింది, మంచి స్థానం ఉంటుందని, పార్టీ అండగా ఉంటుందని చెప్పారని, విత్ డ్రా చేసినాక ఎవ్వరూ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డి తనకు ఏమి తెలియనట్టు మాట్లాడారని అన్నారు. మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ కిరణ్ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంచార జీవితం నుంచి మొదలు కొని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన గంగాధర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో గెలుస్తాడని, నరేందర్ రెడ్డి కి అడ్డుగా ఉన్నాడని ఆలోచించి కుట్రతో విత్ డ్రా చేయించారన్నారు. అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తాన్ని జలగల్ల పీల్చుకున్న నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం సరికాదని ఆరోపించారు.

# నీరా కేఫ్‌ను చాట్ భండార్‌లాగా మార్చారు..





- రేవంత్ సర్కార్‌పై శ్రీనివాస్ గౌడ్ ధ్వజం

**హైదరాబాద్, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** నెక్లెస్ రోడ్డులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ను సుల్తాన్ బజార్‌లోని చాట్ భండార్‌లాగా మార్చారని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. త్వరలోనే నీరా కేఫ్‌ను ఎత్తేస్తున్నారని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఇవాళ ఆ కేఫ్‌ను శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నీరా కేఫ్ రూపురేఖలు మార్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కేఫ్ ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న కులవృత్తులను పునరుద్ధరణ చేసి.. కులవృత్తులను బాగుచేయాలని నాడు కేసీఆర్ ఆలోచన చేశారు. ఈ నేపథ్యంలో అంతరించిపోతున్న నీరాను అందుబాటులోకి తెచ్చి గౌడన్నలకు ఆసరాగా నిలవాలనుకున్నాం. కల్లు, నీరాలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. నా జాతిలో ఉన్న అమృతం లాంటి నీరాను ప్రపంచానికి మరోసారి పరిచయం చేశాం. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ. 20 కోట్లతో దేశంలో ఎక్కడా లేనివిధంగా నీరా పాలసీ తీసుకొచ్చాం. ఆ పాలసీలో నీరాను గౌడ కులస్తులే అమ్మాలని నిర్ణయించామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే నెక్లెస్ రోడ్డులో ఆధునికీకరించిన బిల్డింగ్‌లో నీరా కేఫ్‌ను ఏర్పాటు చేశాం. ఇవాళ ఈ నీరా కేంద్రాన్ని ప్రైవేట్ పరం చేసి శంకర్ రెడ్డి అనే వ్యక్తికి ఇచ్చారని తెలిసింది. దీన్ని సుల్తాన్ బజార్‌లో ఉండే చాట్ భండార్ లాగా మార్చారు. మేము ఏర్పాటు చేసిన ఏసీ, అద్దాలు అన్నీ తీసేసి నీరా కేంద్రం రూపురేఖలు మార్చారు. ఈ కేఫ్‌ను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి గౌడన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. గౌడన్నల గుండెలపై తన్నారు. నీరా పాలసీ ఎత్తేస్తూ, నీరా కేంద్రాన్ని ఎత్తేస్తూ ప్రైవేట్ పరం చేయడం బాధాకరం అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ ఏర్పాటు చేసిన భూమి ప్రభుత్వానిది. నిర్వహణ టూరిజం శాఖకు అప్పగించాం. వెంటనే ఈ కేంద్రం ప్రైవేట్ కాంటాక్ట్‌ను వాపస్ తీసుకోకపోతే మా ఆగ్రహానికి గురిగాక తప్పదు. ఇలాంటి ధోరణిని అన్ని కులాలవారు వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. కొన్ని కులాలను అణిచివేసి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే మంచిది కాదు. వారం రోజుల్లో వాపస్ తీసుకోకపోతే కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉంటుంది. లేదంటే అసెంబ్లీ, సెక్రటేరియట్ సహా హైదరాబాద్‌ను ముట్టడిస్తాం అని మాజీ మంత్రి హెచ్చరించారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామన్నారు పెట్టలేదు అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

- సద్వినియోగం చేసుకున్న వివిధ గ్రామాల ప్రజలు



**చేవెళ్ల, ఫిబ్రవరి23(నినాదం న్యూస్):** పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. ఆదివారం టిఎక్స్ హాస్పిటల్ బంజరహిల్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైభవరెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా పేద ప్రజకు ఆర్థికంగా బలహీనమైన వారికి ఉచితంగా వైద్య సేవలను అందించవచ్చని, ముందస్తు వైద్య పరీక్షలు చేసుకోవడం ద్వారా వ్యాధులను తొందరగా గుర్తించి, ముందస్తు చికిత్సలు పొందవచ్చు. నిపుణులైన డాక్టర్ల నుండి ఉచితంగా ఆరోగ్య సలహాలు, మందుల సిఫారసులు పొందొచ్చు. ఆరోగ్యంపై అవగాహన పెరిగి, జీవిత శైలిని మెరుగుపరుచుకోవడానికి సూచనలు. అందిస్తారన్నారు. రక్త పరీక్షలు షుగర్, బీపీ వంటి మూల పరీక్షలు ఉచితంగా నిర్వహించడం వలన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవచ్చు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపుగా 250 మంది సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. అనంతరం వారికి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భాజపా మండల పార్టీ అధ్యక్షులు అత్తిలి అనంత్ రెడ్డి, నాయకులు, ఊరెల్ల గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ వైస్ ఎంపీపీ కార్న్ శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ డిప్యూటీ సర్పంచ్ విటలయ్య వాడు మెంబెర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలికొంది. వ్యవసాయ పొలంలో యూరియా మందు చళ్ళుతుండగా కొడుకుకు విద్యుత్ షాక్ తగలగా కాపాడే ప్రయత్నంలో తండ్రి మృత్యువాత పడిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ధి వెంకటేశ్( 40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పంట పొలానికి యూరియా చల్లేందుకు ఆదివారం తన కుమారుడు సృజన్‌ను తీసుకుని వెళ్లాడు. తండ్రి యూరియా చల్లుతుంటే కొడుకు గంపలో యూరియా అందిస్తున్నాడు. ఈ క్రమంలో వరి గట్టుపై నడుస్తున్న సమయంలో సృజన్‌ను ఎత్తుకున్న గంప.. పొలంలో వెళ్లాడుతున్న విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో సృజన్ ఒక్కసారిగా కేకలు వేశాడు. ఈ క్రమంలో కొడుకును కాపాడేందుకు వెళ్లిన వెంకటేశ్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకటేశ్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఇక ఈ ప్రమాదంలో సృజన్ భుజంపై ఎముక విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా, విద్యుత్ వైర్ల సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ వైర్ల సమస్యను స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

## ఉప ఎన్నికల్లో గెలుపు మాదే..

### తెలంగాణలో బైపోల్స్ ఖాయం

**సిద్దిపేట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి తలసాని శశ్రీనివాస్ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం. ఆ ఎన్నికల్లో గెలుపు తమదేనని జోస్యం చెప్పారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కొమురవెల్లి మల్లన్న క్షేత్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేశాం. త్రాగు నీరు, వసతి గదులు, బంగారు కిరీటం వంటి అనేక విధాలుగా మల్లన్న ఆలయం అభివృద్ధి చేశాం. కేసీఆర్ హయాంలో మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేశారు కాబట్టే గతంలో సుమారు ఐదు కోట్లు ఉన్న ఆదాయం .. ఇప్పుడు గణనీయంగా సుమారు 20కోట్లకు పైగా చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అవుతున్న రైతులు, సబ్బండ వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్యారెంటీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హనీమూన్ పిరియడ్ అయిపోయింది. ఇకపై ప్రజల ఇబ్బందులపై శ్రద్ధ చూపాలి.

కులగణనపై ఏ కుల సంఘాల నాయకులు సంతృప్తి లేరు. కాంగ్రెస్ ప్రభుత్వం మబ్బే పెట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ విధానాలను అన్ని గమనిస్తున్నారు. రాష్ట్ర జనాభా 4కోట్లకు పైగా జనాభా ఉంటే ప్రభుత్వం 3కోట్ల 70లక్షలుగా చూపిస్తుంది. కులగణనపై హడావిడిగా అసెంబ్లీలో చేయాల్సి తీర్మానం చేయాల్సిన అవసరం లేదు. గతంలోనే మాజీ సిఎం కేసీఆర్ అసెంబ్లీలో కులగణనపై తీర్మానం ప్రవేశ పెట్టారు. మేడిగడ్డలో చిన్న సమస్య వస్తే భూతద్దంలో పెట్టి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్బిసి సొరంగం ఘటనపై ఎవరు భాధ్యత వహిస్తారు. నోరు ఉందిగా అని ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. కేసీఆర్ దూరదృష్టితోనే ప్రాజెక్టులను నిర్మించి రైతులకు అండగా నిలబడ్డారు. అన్నివర్గాల ప్రజలను కదిలిస్తే ఏ ప్రభుత్వం ప్రజలకోసం పనిచేసింది వాళ్ళే చెబుతారు. న్యాయస్థానం తీర్పు మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం, ఆ ఎన్నికల్లో గెలుపు తమదేనని జోస్యం చెప్పారు.

## జీహెచ్ఎంసీ పన్ను బకాయిదారుల్లో పెద్దోళ్లే ఎక్కువ..




**హైదరాబాద్, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** జీహెచ్ఎంసీ పన్ను బకాయిదారుల్లో బడా పారిశ్రామిక వేత్తలు, సంపన్నవర్గాల వారే అధికంగా ఉన్నట్లుగా వెలువడిన కథనాలు ఆసక్తిరేపుతున్నాయి. సాధారణ రైతు..చిరు వ్యాపారుల రుణ, పన్ను బకాయిలపై అధికార దర్పంతో బలవంతపు వసూళ్లకు, జప్తులకు దిగే బ్యాంకర్లు, అధికారులు బడా బాబుల మొండిబకాయిల వసూళ్లకు ఆ స్థాయిలో తమ ప్రతాపం చూపడంలో వెనుకడుగు వేస్తుంటారు. జీహెచ్ఎంసీకి అధిక ఆదాయ దారులకు చెందిన వారే కోట్ల రూపాయల పన్నులను ఎగవేసినట్లు అధికారులు గుర్తించారు. ఏళ్లుగా పన్నులు చెల్లించకపోవడంతో అవి వందల కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు నిర్ధారించారు. ప్రస్తుతం గ్రేటర్ లో 19.5లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారు. వారి నుంచిజీహెచ్ఎంసీకి రూ.11,668కోట్ల ప్రాపర్టీ టాక్స్ రావాల్సి ఉంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 4వేల ఆస్తులకు సంబంధించి రూ.5వేల కోట్ల బకాయిలున్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన 600ప్రాపర్టీలకు సంబంధించ రూ. 500కోట్లకు పైగా బకాయిలు వసూలు కావాల్సి ఉంది. అవన్ని పోగా ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల నుంచి రూ.6వేల కోట్ల ప్రాపర్టీ టాక్స్ వసూలు జరుగాల్సి ఉంది. 2.50లక్షల మంది కమర్షియల్, 17లక్షల మంది రెసిడెన్షియ్ టాక్స్ చెల్లిస్తున్నారు. 6లక్షల మంది నుంచి రూ.5 లక్షలకు పైన ఉన్న బకాయిల విలువ ఏకంగా రూ.860 కోట్లని అధికారులు తేల్చారు. పన్నుల వసూళ్ల కోసం ఒక్క ఖైరతాబాద్ జోన్ పరిధిలోనే 100 మందికి రెడ్ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నోటీసులకు స్పందించకపోతే ప్రాపర్టీ సీజ్ చేస్తామని బల్దియా అధికారులు హెచ్చరించారు. ఈ నెల 18నుంచి వారంట్లు జారీ చేస్తున్నారు. మార్చి 29వరకు వసూళ్ల డ్రైవ్ చేపట్టనున్నారు. ఆస్తి పన్ను కట్టని ప్రముఖుల్లో సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బకాయి రూ.5.50 కోట్లు..అలాగే జూబ్లీహిల్స్ లాండ్ మార్క్ ప్రాజెక్ట్ బకాయి విలువ రూ.52 కోట్లని, ఎల్ అండ్ టీ మెట్రో రైలు బకాయి రూ.32 కోట్లని అధికారులు గుర్తించారు. హైదరాబాద్ ఆస్బెస్టాస్ సంస్థ రూ.30 కోట్లు చెల్లించాలని, ఇండో అరబ్ లీగ్ రూ.7.33 కోట్లు చెల్లించాలని పేర్కొన్నారు. సోమాజిగూడలోని కత్రియా హోటల్ రూ.8.62 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ బకాయి పన్నులు చెల్లించాలని తెలిపారు. వారికి రెడ్ నోటీసులు జారీ చేసినట్లుగా జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లో ఉన్న ఫైవ్ స్టార్ హోటల్ తాజ్ బంజారా రెండేండ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఇప్పటికే అధికారులు సీజ్ చేశారు. రూ.1.43 కోట్ల పన్ను బకాయి చెల్లించాలని రెడ్ నోటీసు ఇచ్చారు. బకాయిదారులంగా వీరంతా తాము జారీ చేసిన రెడ్ నోటీసులకు స్పందించాలని, లేకుంటే ఆస్తులను సీజ్ చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు.

# భూ వివాదాలే హత్యకు కారణం

- హత్య కేసులో ఏడుగురు అరెస్టు మరో ముగ్గురు పరారి
- కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే
- వీడిన రాజలింగమూర్తి మర్డర్ మిస్టరీ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టిస్తూ ఇటీవల జరిగిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి మర్డర్ మిస్టరీ ఎట్టకేలకు వీడింది. హత్యకు ప్రధాన కారణం భూ వివాద కక్ష్యలేనని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. మూడు రోజులపాటు అన్ని రకాల టెక్నాలజీని ఉపయోగిస్తూ చేసిన హత్య కేసు విచారణ అనంతరం హత్య చేసిన ముద్దాయిలతోపాటు ప్రత్యక్షంగా పరోక్షంగా హత్యకు సహకరించిన ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టానికి తరలించినట్లు ఎస్పీ చెప్పారు. ఆదివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి...మృతుడు రాజలింగమూర్తి నిందితులకు మధ్య భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎకరం భూమి విషయంలో గత కొద్ది రోజులుగా తగాదాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో ఇరువురు కోర్టుకు కూడా వెళ్లడం జరిగింది. నిందితులలో ఒకరైన రేణిగుంట్ల సంజీవ్ కుటుంబ సభ్యుల దగ్గర నుండి మోసపూరితంగా ఎకరం భూమి నుండి తన పేరు మీద కొంత భాగాన్ని రాజలింగమూర్తి రిజిస్ట్రేషన్ చేపించుకున్నాడు. ఈ విషయంపై కక్ష పెంచుకున్న సంజీవ్ వారి కుటుంబ సభ్యులు, బంధువులతో తరచుగా తరచుగా రాజలింగమూర్తిని చంపేస్తేనే మనభూమి మనకు దక్కుతుందని చర్చిస్తూ, అదును కోసం వేచి చూస్తున్నానని, అవసరమైతే మీరు సహాయం చేయాలని బంధువులను సంజీవ్ కోరాడు. అంతేకాకుండా రాజలింగమూర్తిని చంపాలన్న తన ప్రణాళికను గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన కొత్త హరిబాబు దగ్గరికి సైతం వెళ్లి వివరించాడు. ఈ క్రమంలో అప్పటికే రాజలింగమూర్తికి శత్రువుగా ఉన్న హరిబాబు రాజలింగమూర్తిని చంపెయ్ బెయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉంటే నేను చూసుకుంటానని సంజీవ్ కు హామీ ఇచ్చాడు. దీంతో సంజీవ్ తన మిత్రుడైన మోర కుమార్ ఇద్దరు కలిసి గత రెండు నెలల క్రితం వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు, ఒక రాడ్ కొనుగోలు చేసి వాటిని తీసుకువచ్చి సంజీవ్ ఇంటిదగ్గర భద్రపరిచారు. 19వ తేదీ రోజున సంజీవ్ కోర్టులో కేసుకి వెళ్లగా అదే సమయంలో రాజాలి రాజలింగమూర్తి తారాసపడ్డాడు. వెంటనే విషయాన్ని అప్పటికే చర్చించిన తన బంధువులతో ఫోన్లో మాట్లాడుతూ ఎలాగైనా రాజలింగమూర్తిని చంపుదామని వారికి చెప్పి, అందుకోసం దాసరి కృష్ణ, నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలు గమనించి వెంటవస్తూ సమాచారం ఇవ్వాలని కోరుతూ నిఘా ఏర్పాటు చేశాడు. సంజీవ్, కొత్తూరు కిరణ్, మోర కుమార్, బబ్లు లు కలిసి సంజీవ్ ఇంటి వద్ద దాచిన కత్తులు రాడును తీసుకొని వచ్చి మృతుడు రాజలింగమూర్తి ఇంటికి సమీపంలో కాపు కాస్తు ఉన్నారు. ఇదే క్రమంలో 19 సాయంత్రం 7 గంటల సమయంలో రాజలింగమూర్తి అంబేద్కర్ చౌరస్తా నుండి తన మోటార్ సైకిల్ పైన ఇంటికి వెళ్తుండగా మూల మార్పు వద్ద ఒక్కసారిగా వాహనానికి అడ్డం తిరిగి కళ్ళలో కారం చల్లి అకస్మాత్తుగా వారి వెంట తెచ్చుకున్న రాడ్డు, కత్తులతో దాడి చేస్తూ విచక్షణారహితంగా రాజలింగమూర్తి పొట్ట భాగంలో కత్తితో పొడవుగా రాజలింగమూర్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజలింగమూర్తి మృతి చెందిన విషయాన్ని నిర్ధారించుకున్న సంజీవ్ అతని అనుచరులు మోటార్ బైకులపై అక్కడినుండి వెళ్ళిపోయారు. ఈ క్రమంలోనే ఘన్పూర్ క్రాస్ వద్ద మరోమారు తెలిసిన మిత్రులు మొబైల్ ఫోన్ తో కొత్త హరిబాబుకు ఫోన్ చేసి రాజలింగమూర్తిని చంపామని సమాచారాన్ని అందించారు. రాజలింగమూర్తి హత్య కేసు కేసును అన్ని రకాలుగా విచారిస్తూ నిందితుల కోసం గాలిస్తుండగా శనివారం సాయంత్రం భూపాలపల్లి శివారులోని కేటీకే 5వ గాని చెక్పోస్ట్ సమీపంలో వారందరినీ పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు. నేరంలో ఉపయోగించిన కత్తులని, రాడ్లని, ఐదు మోటార్ బైకుల తో పాటు ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు తెలిపారు. కాగా అరెస్టు అయిన వారిలో రేణిగుంట్ల సంజీవ్, పింగిలి శ్రీమంతు, మోరే కుమార్, కొత్తూరు కిరణ్, రేణిగుంట్ల కొమురయ్య, దాశరపు కృష్ణ, రేణిగుంట్ల సాంబయ్యలు ఉండగా మరో ముగ్గురు కొత్త హరిబాబు, పుల్ల నరేష్, పుల్లా సురేష్ పరారిలో ఉన్నారని త్వరలోనే వారిని పట్టుకుని కస్టడికి తరలిస్తామని ఎస్పీ కిరణ్ ఖరే చెప్పారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 23(నినాదం ):** నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి కుమార్-సునీత దంపతుల కూతురు వివాహం గిర్ని బావి జిఆర్బి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. పాలాయి మానస-అఖిల్ కుమార్ ల వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,టీపీసీసీ సభ్యులుపెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,మొగిలి వెంకట్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,ములుకల సాంబయ్య,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి కుమార్-సునీత దంపతుల కూతురు వివాహం గిర్ని బావి జిఆర్బి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది.పాలాయి మానస-అఖిల్ కుమార్ ల వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,టీపీసీసీ సభ్యులుపెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,మొగిలి వెంకట్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,ములుకల సాంబయ్య,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి బండి పరామర్శ



**నర్సంపేట, ఫిబ్రవరి 23(నినాదం ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మరణించడం జరిగింది.విషయం తెలుసుకొనికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం నర్సంపేటలోని వారి స్వగృహం నందు కీ. శే.చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వెంట వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా, రాష్ట్ర, జిల్లా,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**నర్సంపేట, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** నెక్కొండ మండలం పనికిర శివారు లోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి- రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి, చెన్నా రావు పేట అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్,ఏజిపి బండి శివకుమార్,గుడి పూజారి చెవ్వ బిక్షపతి,యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య,సంఘనీ మధుకర్ వడ్డే సురేష్, మామిళ్ళ మల్లారెడ్డి బక్కి కుమారస్వామి శేఖర్, బత్తిని శ్రీధర్,నల్లపురాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది




**నర్సంపేట, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ లోని వివిధ మండలాలలోఆదివారం జరిగిన వివాహాలలో పాల్గొని నూతన వాదూవరులను ఆశీర్వదించడం జరిగింది.నర్సంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి సోదరుడు మునిగాల రవీందర్ రెడ్డి - రాణి కుమార్తె చందన రెడ్డి - బీరేందర్ రెడ్డి వివాహానికి,చెన్నారావుపేట మండలం ఎల్లయ్యగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు - శ్రీలత కుమార్తె శిరీష -వినయ్ కుమార్ వివాహం ఖానాపూర్ పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్లో జరగగా వివాహానికి, జాటోతూ బుజ్జమ్మ - ఖంద్య నాయక్ గార్ల కుమార్తె శైలజ - బాబు నాయక్ గార్ల వివాహం ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ హన్మకొండలో జరగగా వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో ఒడీసీఎంఎస్ ఛైర్మెన్, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ క్లస్టర్ బాధ్యులు, ఎల్లయుగూడెం గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భక్త జనంతో కిక్కిరిసిన ఆలయాలు



**మంగపేట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలో శ్రీనాగులమ్మ ఆలయానికి, కోమటిపల్లి సమీపంలోని ముక్కుడు పోశమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్టాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మారు మ్రోగిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని దైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ తదితరులు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి మహిమలను వివరించారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రంలో భక్తులు భోజనాలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివరాజు శేషు, జి.గణేష్. ఎస్.నవీన్, ఇ.నాగార్జున్. జి.మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగరావు తదితరులు తగిన ఏర్పాట్లను చేశారు. రాజుపేట శివారు లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బాడిశ వారి ఇలవేల్పు అయిన నాగులమ్మ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ (దేవర బాల ), ఆలయ పూజారి బాడిశ నాగరమేష్, బాడిశనవీన్ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## క్యాన్సర్‌తో ప్రైవేట్ ఉపాధ్యాయుడి మృతి...!



**జమ్మికుంట, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** గత 30 సంవత్సరాలుగా జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుండ్ల రమేష్(50) ఆదివారం సాయంత్రం క్యాన్సర్ తో మృతి చెందాడు. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లోని సుపరిచితమైన వ్యక్తిగా, క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా, వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత గుండ్ల రమేష్ కి చెందుతుందని ఇటువంటి వ్యక్తి గత ఆరు నెలల నుంచి పెద్ద ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ట్రస్మా మండల అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరు సంపత్ రావు పేర్కొన్నాడు.

## కనుల పండువగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం





**కోదాడ, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో గల అభయాం జనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం భక్త జన సమూహం లో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చొని ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణా హుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారం భించారు ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటే శ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాస రావు, గౌరవా అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్ధి సాధించడమే తేజ విద్యాలయ లక్ష్యం




**కోదాడ, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధించడమే తేజ విద్యాలయ లక్ష్యమని తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తుమ్మ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం తేజ విద్యాలయ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని, తేజ విద్యా సంస్థల్లో చదవడం వలన సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, చాలామంది విద్యార్థులు రుజువు చేశారని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులు ఇచ్చే వీడ్కోలు వేడుకను విభిన్నంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థుల పాఠశాల విద్య అనుభవాలు మరియు వారి జ్ఞాపకాలను కలగలిపిన " జ్ఞాపకాల హరివిల్లు " అనే పుస్తకం గా అచ్చు వేసి బహుమతిగా అందించడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సోమిరెడ్డి, జానకి రాములు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు వారు కోరుకున్న రంగాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్, ఎస్ఐ యాదగిరిలు అన్నారు. ఆదివారం రాత్రి వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గుర్తుతెలియని వారి నుంచి ఫోన్‌లలో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించకూడదని అన్నారు. మీకు ప్రైజ్ మని వచ్చిందని ఓటిపిలు చెప్పమని వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ళు ఖాతాల నుండి డబ్బులు తస్కరించకముందే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతిబింభం



**కోదాడ/అనంతగిరి,ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతిబింబంగా నిలుస్తాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ఆదివారం లింగమంతుల స్వామి జాతర గ్రామంలోని ప్రజలు ,యాదవులు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు స్వామివారికి చెన్నపట్నం తీసి పాలపొంగళ్లు సమర్పించి, నైవేద్యంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించినట్లుగా తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే జాతరలకు దేవాలయాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిధులను మంజూరు చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో జాతరలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి, సైదా, భూక్య బోస్, ఏడుకొండలు, చిన్న వెంకన్న , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఫ్రీ చికెన్ మేళా



**చౌటుప్పల్ ఫిబ్రవరి 23(నినాదం న్యూస్) :** పట్టణ కేంద్రంలో చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించగా భారీగా ప్రజలు హాజరయ్యారు దాదాపు 500 కిలోల ఉడికించిన చికెను ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే ఎలాంటి వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ సంస్థ తెలంగాణ ఇన్చార్జి సెంథిల్ కుమార్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.


## ఉచిత లివర్ క్యాంప్ ప్రారంభం

- ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- డాక్టర్ మట్టా రాకేష్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్




**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాంపు కార్యక్రమంలో వారు పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఈ ఆర్ సి పి సౌకర్యంతో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఓపి 5000 రూపాయల విలువ చేసే ఫైబ్రో స్కాన్, రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ మట్టా రాకేష్ కేర్ డయాగ్నస్టిక్ నిర్వాహకులను పలువురు అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రామారావు



**కోదాడ/అనంతగిరి ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గ్రందే రామారావును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియమక పత్రాన్ని ఆదివారం అందజేశారు.. కోదాడ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం లో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకుల సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రామారావుమాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన అధ్యక్షునికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తన దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## హజ్రత్ అబ్బాస్ దర్గాను సందర్శించిన కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి ,ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** మండలంలోని పీకే మల్లెపల్లి లో ఉన్న సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ఆదివారం దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన దర్గా ఉరుసు ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉంద న్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాదేపల్లి నీరంజన్,మహేందర్ పాల్గొన్నారు.

## సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అల్వాల్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్‌లోని మచ్చ బొల్లారంలో అరుంధతి ఆసుపత్రి సహకారంతో సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం మార్కెట్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ మాట్లాడుతూ గతంలో మా సేవా సమితి ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్మించాము ఇవ్వాలా అరుంధతి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది బిపి జి ఆర్ బి ఎస్ ఈసీజీ టెస్టులు ఉచితంగా చేశారు మరియు ఔషధాలు ఉచితంగా పంపిణీ చేశారు ఉండటానికి తగు సలహాలు జాగ్రత్తలు డాక్టర్లు తెలియజేశారు అరుంధతి ఆసుపత్రి వ్యవస్థాపకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి సురేష్ సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి పరమేష్ అతిక్ జావిద్ మహేష్ వినయ్ డప్పు రాజు రాజేష్ మధుసూదన్ రెడ్డి శ్రీను సందీప్ రెడ్డి సతీష్ బషీరుద్దీన్ అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్న విజయరామ్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పలు దేవాలయాలలో నిర్వహించిన ఉత్సవాలలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి ఇతర నేతలతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా గాజులరామారం 125 డివిజన్ బాలయ్య నగర్ బస్తీలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి పున: ప్రతిష్ట, నందీశ్వర ధ్వజస్తంభ, శిఖర కలశం నూతన ప్రతిష్ట మహోత్సవములో విజయరామరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చిన్న చౌదరి, జునైద్, బాలయ్య బస్తి అధ్యక్షులు నగేష్, పార్వతి, చిన్న, రవికిరణ్, కన్నా పీరారెడ్డి, సుంకరి చందు ముదిరాజ్, చంద్రశేఖర్ గౌడ్, లెనిన్ నగర్ బస్తీ అధ్యక్షులు తారా సింగ్, వనం రాజు, భాస్కర్, శివ నాయక్, తౌరియా నాయక్, వెంకట్, రవికిరణ్, కన్నా ప్రసాద్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యుజిసి నెట్‌లో ప్రతిభ కనబరచిన గోపి



**కొడంగల్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్ గ్రామానికి చెందిన గోపి, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన "యూజిసి నెట్" పరీక్షలో విజయం సాధించాడు. మారుమూల ప్రాంతం బిచ్చల్ గ్రామంలో ఒక మామూలు రైతు నర్సప్ప, నర్సమ్మ దంపతులకి జన్మించిన గోపి, ఆర్థిక అవసరాలకు కుటుంబంపై ఆధారపడకుండా తను ఉన్నత విద్యను చదవాలని ఒక దృఢమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎక్కడ కూడా వెనతిరిగి చూడకుండా తను చదువుకోడానికి ఆర్థిక పరిస్థితుల కోసం మేస్త్రీపని, సెంట్రింగ్ పని చేస్తూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్.ఏ తెలుగు పూర్తిచేశాడు. ప్రస్తుతం జూనియర్ కాలేజ్ లెక్చరర్ గా కొనసాగుతున్నాడు. అక్కడనే ఆపకుండా ఇంకా పై చదువులు చదువుకోవాలని దృఢ సంకల్పంతో యూజీసీ నెట్ లోకూడా విజయం సాధించినందుకు కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు యు.రమేష్ బాబు గోపికృష్ణకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు విద్యావంతులు, అతని మిత్రులు కూడా గోపిని అభినందిస్తున్నారు.

## ఘనంగా రాజగోపురం ప్రతిష్ట మహోత్సవం



**అల్వాల్. ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** అతి పురాతనమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్లో దేవాలయ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అంకురార్పల తో మొదలైంది 23వ తారీకు ఆదివారం నుండి 26 ఫిబ్రవరి బుధవారం వరకు ఉంటుందని ఆలయ ట్రస్ట్ అర్చకులు తెలిపారు. చారిత్రాత్మకమైన సుమారు 400 సంవత్సరంల కిందట నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వైభవం చాటే విధంగా దేవాలయ మహా రాజ గోపురం నిర్మాణం చేయడం జరిగిందని, ఆ రాజగోపాల ప్రతిష్టను కుంభ ప్రోక్షణమును శ్రీ దండి చిన్న రామానుజ జీయర్ స్వామి కరకమలం చేత ప్రాణ ప్రతిష్ట కుంభ ప్రోక్షణ మహోత్సవము జరుగుతుందని అల్వాల్ భక్తులు ప్రజలందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో యజ్ఞా చార్యులు, లక్ష్మణాచార్యులు ఆలయ ట్రస్ట్ సభ్యులు పరంధామ రంగారావు , నాగన్న, తిరుపతిరావు, సీతారామరావు , చలపతిరావు, చంద్ర ప్రకాష్ రావు, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టన్నెల్ ప్రమాదంపై స్పందించిన గవర్నర్..

- జిల్లా కలెక్టర్‌కు ఫోన్



**శ్రీశైలం, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే 24 మంది సింగరేణి బృందం , 120 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు , ఆర్మీ టీమ్, రాష్ట్ర పోలీసులు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. కాగా ఈ టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్పందించారు. ఈ మేరకు ఆయన స్థానిక జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి.. ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. టన్నెల్ లోపల చిక్కుకున్న సిబ్బందిని ప్రాణాలతో బయటకు తీసుకువచ్చేల ప్రయత్నించాలని గవర్నర్ కలెక్టరకు సూచించారు. కాగా ఈ టన్నెల్ ప్రమాదం లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు సొరంగ మార్గం లో 13.5 కిలోమీటర్ల వరకు సహాయక బృందాలు వెళ్లాయి. మరో కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు అడ్డంకిగా మారాయి. మరోవైపు సొరంగలో నీటి ఉధృతికి టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్ల వెనక్కి వచ్చినట్లు సమాచారం. టన్నెల్ బోరింగ్ వెనక్కి రావడంతో 200 మీటర్ల గ్యాప్ ఏర్పడింది. దీంతో చిక్కుకున్న వారి స్పందన కోసం సొరంగంలో రెస్క్యూ టీమ్అ రుపులు, కేకలతో హోరెత్తిస్తున్నారు. అండర్ వాటర్ స్కానర్లు, లైఫ్ జాకెట్లు ధరించి సొరంగం కూలిన ప్రాంతానికి ఆర్మీ బృందం లోకో ట్రెయిన్ సాయంతో వెళ్తోంది. కాగా ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. సహాయక చర్యలకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటుంది.

# కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

- వైద్యులు సేవా దృక్పథంతో వృత్తిని కొనసాగించాలి
- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర,కొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన కారుణ్య సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు సామాజిక సేవా దృక్పథంతో నియోజవర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆధునిక వైద్య పరికరాలతో నూతన హాస్పిటల్ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్



డాక్టర్.కె మణిరత్నం,డైరెక్టర్లు వై.రాజు రెడ్డి,వినోద్ రెడ్డి,రంజిత్ రెడ్డి,బాలప్ప,ఎల్లప్ప, బాలమల్లేష్, అంజయ్య, రాములు, బుచ్చి రెడ్డి,



ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ యాదవ్ షాకీర్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకలు శుభకార్యాలలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరైనారు. అందులో భాగంగా గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్లో శివాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో, ఇందిరానగర్‌లో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో, బాలయ్య నగర్ లో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ జాతర లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేకరీ గడ్డలో నిర్వహించిన సందల్ వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొన్నారు. రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు విశ్వకర్మ సోదరుడు లింగంలోకేష్ కుమార్తె భార్గవి వివాహ వేడుకల్లో, శివరాత్రి యాదగిరి కుమార్తె వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, విగ్నేష్, శివ, ఈశ్వర్, దత్తు, తారా సింగ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, పర్వీన్ అఫ్జల్ ఫరీద్ యాసిన్ గఫార్ దుర్గా కమిటీ సభ్యులు,జిల్లా ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు పోసి మురళీకృష్ణ, శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి జోగారావు, కుప్పిలి కోటేశ్వరరావు, అనుపోజి మల్లేశ్వరరావు, తిరుపతి రావు, ఈశ్వర్, ప్రకాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు

- పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనం ఏర్పాటు
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన సొంటిరెడ్డి పున్నారెడ్డి కుటుంబసభ్యులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** టీపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ ఎస్పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి కుమార్తె సొంటిరెడ్డి హేమశ్రీ జన్మదిన వేడుకలను గాజులరామారంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. హిమశ్రీ జన్మదిన వేడుకలను జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె జన్మదిన వేడుకలు సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి గాజులరామారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న 1500 మంది విద్యార్థులకు అవసరమైన భోజనమును ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి సొంటి రెడ్డి పున్నారెడ్డి, కుటుంబ సభ్యులు కలిసి సహపంక్తి భోజనం చేశారు.



చిరంజీవి హేమశ్రీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, అధ్యాపక బృందం బృందం శుభాకాంక్షలు తో పాటు శుభాశీస్సులు అందజేశారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు తనివి తీరా ఆస్వాదించి విద్యార్థినీ విద్యార్థులు సమాజానికి ఉపకరించే విధంగా నృత్య రూపంలో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను కలపై ఆసక్తిని ఉపాధ్యాయులు గుర్తించి ఆయా రంగాలలో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పుల్లారెడ్డి సూచించారు.

## మందుబాబులకు సర్కార్ గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** మందుబాబులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్) కొత్త లిక్కర్ బ్రాండ్స్ను ఆహ్వానించడానికి అవసరమైన చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ఆదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. తెలంగాణలో లేని విదేశీ దేశీయ లిక్కర్ బీర్ కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకోవడానికి కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కానీ కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవని నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తులో జతపరచాలని కోరింది. అయితే తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇటీవల టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ కొత్త కంపెనీలపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేశారు. తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల ఆహ్వానానికి కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. కొత్త దరఖాస్తులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీలకు నిర్దేశించింది. టీజీబీసీఎల్ తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి



దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు ఆన్లైన్లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనుంది. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి సరఫరా చేస్తున్న సప్లయర్స్ మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. వీటన్నిటిని తరువాత తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

## పది రోజులు గడుస్తున్నా.. బాధ్యతలు చేపట్టని ఎంపీడీవో.?

**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల ఎంపీడీవోగా బి శ్రీనివాసును నియమిస్తూ ప్రభుత్వం ఈనెల 11వ తారీఖున ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఎంపీడీవోలను నియమించెందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ తరుణంలోనే మఠంపల్లి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసను అనంతగిరి మండలానికి బదిలీ చేసింది. కానీ ఉత్తర్వులు వచ్చి పది రోజులు గడుస్తున్న నేటికీ శ్రీనివాస్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టలేదు. మండలంలో అనేక సమస్యలు ఉన్నాయి. నూతన ఎంపీడీవో వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. త్వరితగతన బాధ్యతలు చేపట్టాలని కోరుతున్నారు.




## అక్కాచెల్లెళ్లపై సామూహిక లైంగిక దాడి



**నిజామాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని దుబ్బాక ధనంబండ తండా అటవీ ప్రాంతంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు సామూహిక లైంగిక దాడికి గురయ్యారు. ధర్పల్లి ఎస్సై జాడి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నలుగురు యువకులు నిజామాబాద్ పరిసర ప్రాంతానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెలును పరిచయం చేసుకుని ధనంబండ తండా నల్లగొండ నరసింహస్వామి ఆలయ సమీపానికి తీసుకొచ్చారు. వారిలో చెల్లెలుకు మద్యం తాగించి అఘాయిత్యానికి ఒడిగట్టారు. అక్క వారిని ప్రతిఘటించి అక్కడి నుంచి పరుగున రోడ్డుమీదకు వచ్చి కేకలు వేసింది. రోడ్డు వెంట వెళ్తున్న స్థానికులు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. బాధిత మహిళలు పూర్తిగా కోలుకున్న తరువాత వివరాలు తెలుస్తాయని ఎస్సై వెల్లడించారు. కాగా నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## కులగణనలో పాల్గొనని వారు పేర్లు నమోదు చేసుకోవాలి



**అల్వాల్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుల గణన పాల్గొనని వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏ బ్లాక్ కాంగ్రెస్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి తెలిపారు. 16 నుండి 28. వరకు కుల గణన సర్వే జరుగుతున్నది కావున 135 డివిజన్ వెంకటాపురం అల్వాల్ ఉదయము 10 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల వరకు సర్వేలో పాల్గొనని వారు ఉన్నచో ఈ సమయంలో వచ్చి సుభాష్ నగర్ లో గలవార్డ్ ఆఫీసులో అప్లై అప్లై చేసుకోవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లింగ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శివలింగ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, గోపాల్ రెడ్డి, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్, నల్తూరి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, అర్కల జీతయ్య, తిరుమలేష్, చౌటి మురళి, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి కూనా శ్రీశైలం గౌడ్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ఆయన భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్,ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం,ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న, నాగరాజు, హన్మంత్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,షాకీర్,కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు,భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరిపించాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద జరిగిన ప్రమాదంలో అనేక పరిణామాలు ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగ మార్గమని, 20 సార్లు మార్పులు చేయడం వలన సొరంగ మార్గం అంచనాలు పెరిగి మరింత ఆలస్యం జరిగిందని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో పనులు చేపట్టకపోవడం వలన పై కప్పు స్లాబ్ తుప్పు పట్టి ఈ ప్రమాదం జరిగిందని, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలనే ఈ ఘటన జరిగిందని ఆయన ఆరోపించారు. 2007, 2015లో కృష్ణా నది పరివాహక ప్రాంతాలను సీపీఐ బృందం సందర్శించినప్పుడు శ్రీశైలం సొరంగ మార్గం త్వరగా పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు నీరందించాలని చెప్పడం జరిగిందని అప్పుడే పనులు ప్రారంభించినా, గత ప్రభుత్వ కాలంలో పదేళ్లపాటు పనులు చేపట్టకపోవడం వలన మరింత ఆలస్యం జరిగిందన్నారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైన వారిని యుద్ధ ప్రాతిపదికన రక్షించాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

## సీఎం సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన కవ్వంపల్లి



కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం కరీంనగర్ లో పాల్గొననున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితర నాయకులతో కలిసి సీఎం సభ జరిగే ఎస్సారార్ కళాశాల మైదానానికి వెళ్లి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. సభావేదిక, వేదికపై ఆశీనులయ్యే అతిథులకు ఆసనాల ఏర్పాటు, సభకు విచ్చేసే పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కుర్చీలు, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అందరూ ఆసాంతం వినేలా మొరాయింపులు లేని మంచి మైక్ సెట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుంచి బయటపడ్డా

### -స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ): తన ఆరోగ్య పరిస్థితి పూర్తి నిలకడగా ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు ఆదివారం నాడు కరీంనగర్లోని ఆసు పత్రిలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,దేవుని ఆశీస్సులు గ్రాడ్యుయేట్ ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డానని చెప్పారు ఫోన్లో అందుబాటులో లేకపోతున్నానని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అండగా ఉండాలని కోరారు పూర్తిగా కోలుకున్న వెంటనే అందరిని నేరుగా వచ్చి కలుస్తానని అన్నారు ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి తన విజయానికి కృషి చేయాలని అన్నారు.

## నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### -కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్,ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):

మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరు

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎఐసిసి కార్యదర్శి పి విశ్వనాథన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, ఇందులో భాగంగానే దేశంలోని ఎక్కడా లేని విధంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమన్నారు. అదే విధంగా భారత దేశ చరిత్రలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీ సైతం ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని , క్రీడల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి ఒలంపిక్స్ లో అత్యధికంగా మోడల్ సాధించడమే లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇన్నాళ్లు ప్రతిభ ఉన్నా తగిన ప్రోత్సాహం కరువైన క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఒక ఏడాది కాలంలో 55,000 ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క పట్టభద్రుడిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తీసుకున్న చర్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులందరూ అక్కున చేర్చుకొని అండగా నిలవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత బలం చేకూర్చాలని వెలిచాల రాజేందర్ రావు విజ్ఞప్తి చేశారు. ఈనెల 24వ తేదీన సోమవారం మూడు గంటలకు కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభకు జిల్లాలోని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాజేందర్ రావు కోరారు.

## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

### మున్నూరు కాపుసంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య



కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలకు అతీతంగా మన హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపుసంఘం రాష్ట్ర అధ్యక్యులు కొండా దేవయ్య పటేల్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ లొ ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లహరి శంకర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిమున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్లి మాట్లాడుతూ 5000 కోట్ల రూపాయల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలో మున్నూరు కాపు లకు జరిగిన అన్యాయంపై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించి మార్చి చివరి వారంలో ఆత్మగౌరవ సభను హైదరాబాదులో నిర్వహించాలని, మున్నూరు కాపులకు రాజకీయంగా గాని సామాజికంగా గాని ఏ విధమైన ఇబ్బంది జరిగిన సమైక్యంగా ఎదుర్కొనేందుకు ముందుకు వెళ్లాలని ఈ మూడు అంశాలపై సమావేశంలో తీర్మానించారు. దీనికోసం ఐక్యవేదికను ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల పట్ల అధికార ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబిస్తూ బీసీలను అందులో మున్నూరు కాపులను మరి తక్కువ చూపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపుల శక్తి నిరూపణకు సమయం అసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, కార్యదర్శి కొట్టే మహేష్, వెంగళ రమేష్, మరాటి సత్తన్న, శెట్టిపల్లి నరేందర్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# విద్యావేత్తలు కాదు ... విద్యా వ్యాపారవేత్తలు

- జై తెలంగాణ అని నినాదించేది నేనొక్కన్నే
- 317 జివో ఉద్యోగులకు శాపంగా మారింది
- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని ఆర్కే గార్డెన్ లో మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియాతో మాట్లాడుతూ,కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తనపై కుట్రలు జరిగాయంటూ మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ గారు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నవారే అని సర్దార్ రవీందర్ సింగ్ గారు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన వేసిన కాంగ్రెస్ ఖాతలోకే పోతుందని , పట్టభద్రులు మోసపోవద్దని హెచ్చరించారు. ఉద్యమకరుడిగా అరెస్టుల అదరకుండ ... బెదిరింపులకు బెదరకుండా . ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా నేనున్నని గుర్తుచేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా మీ సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు,మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణ గారిని బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని తనకు బీ ఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్ గారూ ప్రసన్న హరికృష్ణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వదని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణ గారికి ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం , పుస్తకాల వ్యాప్తర స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు నిరసనలు చేశారా అంటూ ప్రశ్నించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి %d% న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి గారు , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష , ఉప్పు రాజు , సమ్మయ్య , రాజ్ కుమార్ , శ్రీధర్ , లవన్ , వైద్ , మధు ,గోట్టం మహేష్ గారు , విద్యార్థి ఉద్యమకారులు రాము యాదవ్ గారు , తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ): పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది

- పట్టభద్రులు, టీచర్స్‌తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు
- మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు
- బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా




కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ): జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్దిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి

- నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కో ఆర్డినేటర్‌లతో ప్రత్యేక సమావేశం
- భారీ మెజార్టీలో హుజురాబాద్ నియోజకవర్గం ముందుండాలి
- సిఎం రేవంత్ రెడ్డి సభకు పట్టభద్రులు తరలిరండి



జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్): ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే,బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళు న్నామని అన్నారు. ప్రభుత్వ,ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని,ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు. సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజూరాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ హుజూరాబాద్ పట్టణ మహిళా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొన్నారు.

## దుర్గ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ బిఎండి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆర్తోపెడిక్ డాక్టర్ జి రాజేష్ కుమార్ (ఎమ్ ఎస్ ఆర్తో) కీళ్ల ఎముకలకు సంబంధించిన వ్యాధులు నడుము మెడ కీళ్ల మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న 250 మంది రోగులకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎముకల సాంద్రత పరీక్షలు (బిఎండి),బిపి,జిఆర్బిఎస్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి రోగులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఎక్కువగా కాయ కష్టం చేయడం వల్ల వారి ఎముకల్లో ఉన్న సాంద్రత తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటి పరీక్ష నిర్వహించటానికి దాదాపు రూ2500 వరకు ఖర్చు అవుతాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ఉచితంగా దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో బిఎండి క్యాంప్ నిర్వహించడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. దీంతోపాటు ఎక్సరే, షుగర్ టెస్ట్, రక్త నమూనా పరీక్షలను అవసరమైన వారికి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ జి రాజేష్ కుమార్ దుర్గా హాస్పిటల్ మేనేజ్మెంట్ పదాల కిరణ్ గౌడ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలపరుస్తున్న అంజిరెడ్డిని గెలిపించండి



మల్యాల ఫిబ్రవరి 23( నినాదం న్యూస్): మండలంలోని మద్దుట్ల ,మల్యాల , గ్రామాలలో కరీంనగర్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని మల్యాల మండల బిజెపి నాయకులు ఆదివారం పట్టభద్రుల ఓటర్లను కలిసి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బింగి వేణు. మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం. కెలేటి రమేష్. బొట్ల ప్రసాద్, జనగాం రాములు బొబ్బిలి వెంకటస్వామి బొమ్మన రమేష్ సంకుర్తి తిరుపతి. తదితరులు ఉన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర



కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) : అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో గంగమ్మ తల్లి పండగ జాతర ఉత్సవాలు కులమతాలకు అతీతంగా కనుల పండువగా ఆదివారం భక్తులు జరుపుకున్నారు. కొన్ని సంవత్సరాల నుండి ప్రతీకంగా మహాశివరాత్రి ముందు జరుపుకునే పండగ ఉత్సవాలకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు గ్రామ భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. ఆలయం పూజారి బత్తుల వీరమ్మ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారిని ట్రాక్టర్ పై ఊరేగింపుగా బయలుదేరి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఊరికి కిలోమీటర్ల దూరంలో ఉన్న గంగమ్మ దేవాలయంలో మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వివిధ కులాల వంశీకులు గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు గోపతి సత్యనారాయణ చిత్తలూరు వెంకటేశ్వరరావు చిత్తలూరి ప్రసాద్ రామినేని సురేష్ టీచర్ గోపతి గోపాలకృష్ణ వివిధ గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ మద్దతు హరికృష్ణకే

### - ప్రైవేట్ టీచర్స్ అధ్యక్షుడు విజయ్‌కుమార్




మంథని ఫిబ్రవరి 23( నినాదం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ ( గురుదక్షిణ ) మద్దతు ప్రసన్న హరికృష్ణ కేనని వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మద్దతు ప్రసన్న హరికృష్ణ కే అని తెలిపారు. గత ఐదు నెలలుగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథని లోనీ గురువులతో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణ కే అని నిర్ణయించారు, ముఖ్యంగా ప్రైవేట్ గురువులకి , ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ తెలిపారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ, ప్రసన్న హరికృష్ణ కు ఓటు వేయాలన్నారు.


## నేడు సీఎం రాక

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నస్పూర్ కు రానున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్దతుగా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగిస్తారు. నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రులు సుమారు 12 వేల మంది హాజరు కానున్నారని పేర్కొన్నారు.

నినాదం అవని 10



# ఖర్బూజాలు అందించే ఆరోగ్య ప్రయోజనాలెన్నో..



వేసవి కాలంలో ఎండ వేడి నుంచి తప్పించుకునేందుకు అందరూ చల్లని మార్గాల వైపు చూస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు చల్లని నీళ్లను తాగడం, కొబ్బరి నీళ్లను తీసుకోవడం లేదా పలు రకాల పండ్లను తినడం చేస్తుంటారు. అయితే ఈ సీజన్‌లో మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో ఖర్బూజా పండ్లు కూడా ఒకటి. ఇవి రుచికి చప్పగా ఉంటాయి. కనుక చాలా మంది వీటితో జ్యూస్ తయారు చేసి అందులో కాస్త చక్కెర లేదా తేనె కలిపి తాగుతుంటారు. ఖర్బూజాలను షుగర్ ఉన్నవారు కూడా తినవచ్చు. కాకపోతే చక్కెర, తేనె ఉపయోగించకూడదు. వీటిల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఖర్బూజాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, కనుక వేసవి సీజన్‌లో ఈ పండ్లను అసలు మిస్ చేయకూడదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**జీవక్రియలు సక్రమంగా..**

ఖర్బూజాల్లో 90 శాతం నీరే ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. వేసవిలో ఈ పండ్లను తింటే వేసవి తాపం నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరం చల్లగా ఉంటుంది. వేడి మొత్తం పోతుంది. ఖర్బూజాల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు ఎ, సి, బి6 అధికంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఖర్బూజాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఈ పోషకాలు అన్నీ అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించ్ బడడానికి ఎంతగానో సహాయం చేస్తాయి. దీంతో మనం అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం.

**బరువు తగ్గవచ్చు..**

ఖర్బూజాల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. ఖర్బూజాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఖర్బూజాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలం పేగుల్లో సులభంగా కదిలేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో క్యాలరీలు తక్కువగా, నీటి శాతం అధికంగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారు తమ డైట్‌లో ఈ పండ్లను చేర్చుకోవాఇ. ఇవి ఆహారం అధికంగా తీసుకోకుండా చేస్తాయి. ఆకలిని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది.

**గుండె జబ్బులు రావు..**

ఖర్బూజాల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ఖర్బూజాల్లో విటమిన్ ఎ, బీటా కెరోటీన్ అధికంగా ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. ఇలా ఖర్బూజాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో ఈ పండ్లను తినడం మరిచిపోకండి.

# పుదీనా ఆకులను వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే

వేసవి కాలం ప్రారంభం అయినప్పటి నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుంటాడు. దీంతో ఓ వైపు ఎండలు మండిపోతూ ఉంటాయి. మరోవైపు వేసవి తాపం పెరుగుతుంది. వేసవి మనకు అనేక అనారోగ్య సమస్యలను కూడా తెచ్చి పెడుతుంది. ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే శరీరంలో ద్రవాలు అన్నీ ఖర్చయి పోతాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమయంలో ఎండలో తిరిగితే ఎండ దెబ్బ బారిన కూడా పడతారు.

కనుక వేసవి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారాలే కాకుండా శరీరాన్ని చల్లబరిచే ఆహారాలను కూడా తీసుకోవాలి. ఇలాంటి వాటిల్లో మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుదీనా. పుదీనా ఆకులు ఎంతో తాజాదనాన్ని అందిస్తాయి. ఇవి మనకు చల్లదనాన్ని అందిస్తాయి. అందుకనే చాలా మంది వేసవిలో తలకు పెట్టుకునే షాంపూలతోపాటు జుట్టుకు రాసుకునే ఆయిల్స్ కూడా పుదీనా ఉన్నవి వాడుతుంటారు. అయితే ఈ సీజన్‌లో పుదీనా నీళ్లను తాగితే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



**జీర్ణ వ్యవస్థ చల్లగా..**

పుదీనా ఆకులను రాత్రంతా నీటిలో వేసి అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఆ నీళ్లను తాగాలి. లేదా పుదీనా ఆకుల నుంచి తీసిన రసాన్ని చల్లని నీటిలో కలిపి తాగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇక పుదీనా ఆకులను నేరుగా నమిలి తినవచ్చు లేదా రసం కూడా తీసుకోవచ్చు. ఇలా పుదీనాను అనేక రకాలుగా తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. పుదీనా జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. పుదీనా ఆకులకు శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంది. కనుక జీర్ణ వ్యవస్థలో ఉండే మంట తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

పుదీనాను తీసుకుంటే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ముఖ్యంగా రోజంతా ఎండలో తిరిగే వారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. పుదీనా ఆకులను నమలడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. పుదీనా ఆకులను వేసి మరిగించిన నీళ్లను తాగితే ఆ వాసనకు ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది.

**చర్మ సంరక్షణకు..**


పుదీనా ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల పుదీనా ఆకులను పేస్ట్‌లా చేసి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా ఉపయోగించవచ్చు. దీంతో చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారి సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటుంది. చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. పుదీనా ఆకులను వేసి మరిగించిన నీళ్లను తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి కూడా పుదీనా మేలు చేస్తుంది. ఈ ఆకులను నమిలి తింటున్నా లేదా నీళ్లను తాగుతున్నా దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాస సమస్యలు తగ్గుతాయి. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా ఆడుతుంది. ఇలా పుదీనా ఆకులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



నినాదం మార్కెట్ NINADAM MARKET

# స్వచ్ఛమైన పసిడి ధరలు తగ్గాయ్


**- తాజా బంగారం, వెండి రేట్లు చూశారా..?**



గత కొద్దిరోజులుగా కొండెక్కి కూర్చున్న బంగారం ధరలు కొద్ది కొద్దిగా నేలచూపులు చూస్తున్నాయి. ప్రపంచ మార్కెట్ ప్రభావంతో భారత్ బులియన్ మార్కెట్లో బంగారం ధరల్లో మార్పు చోటు చేసుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఒక ఔన్సు (31.10 గ్రాములు)లకు గ్లోబల్ మార్కెట్లో 15 డాలర్ల వరకు తగ్గి 2935 డాలర్ల వద్దకు దిగివచ్చింది. అతివల మదిని దోచే ఆభరణాలు.. స్వర్ణకాంతులే..! కానీ.. ఆ స్వర్ణం.. ఇప్పుడు కొనే స్థితిలో లేకుండా.. పరుగులు పెడుతోంది. ఆకాశమే హద్దుగా పెరిగిపోతోంది పసిడి ధర.. అయితే పసిడి ప్రియులకు ఇది కాస్త ఊరటనిచ్చే విషయమే..బంగారం పసిడి ధరలు తగ్గాయి అండోయ్. ఇటీవలి వరకు బంగారం ముట్టుకుంటే ఒట్టేనన్నట్టుండేది. 90 వేలు ఎప్పుడు టచ్ చేద్దామా అని ఆవురావురుమంటుంది గోల్డ్. పెళ్ళిళ్ళు, పండుగలు శుభకార్యం ఏదైనా భారతీయుల ఇంట బంగారం ఉండాల్సిందే. అలాంటిది ఆకాశాన్నంటుతోన్న ధరలు ఆ మాటెత్తకుండా చేశాయి. ఇప్పటి వరకు పైపైకి ఎగిసిన పసిడితల్లి ఇప్పు డిప్పుడే కొద్దిగా డౌన్ అవుతుంది. గత రెండు రోజులుగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. మార్కెట్లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర క్రితం రోజుతో పోలిస్తే 10 గ్రాములపై రూ.330 మేర తగ్గింది. దీంతో ఆదివారం, ఫిబ్రవరి 23 తులం రేటు రూ. 87,770 వద్ద ట్రేడవుతుంది. ఇక 22 క్యారెట్ల జ్యూయలరీ గోల్డ్ రేటు మళ్లీ పెరిగింది. క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ 10 గ్రాములపై రూ. 200 పెరిగి రూ. 80 వేల 450 వద్దకు చేరింది. విజయవాడ, విశాఖపట్నంలో.. 10 గ్రాముల 22 క్యారట్ల పసిడి ధర రూ.80,450 కాగా.. 24 క్యారట్ల ధర రూ.87,770 వద్ద కొనసాగుతుంది.

## బీఎస్ఎన్ఎల్‌లో వీఐపీ నంబర్ పొందడం ఎలా..

ఒక కస్టమర్ ఒకేసారి ఒక నంబర్‌ను మాత్రమే ఎంచుకోవచ్చు. నంబర్‌ను బుక్ చేసుకున్న వెంటనే మీరు చెల్లించాలి. ఈ సౌకర్యం కార్డ్ ఆధారిత) కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ పంపిన 7-అంకెల పిన్ 4 రోజుల వరకు చెల్లుతుంది. ఈ రోజుల్లో చాలా మంది తమ మొబైల్ నంబర్ ప్రత్యేకంగా ఉండాలని భావిస్తుంటారు. దీనిని సాధారణంగా నంబర్ లేదా ఫ్యాన్సీ నంబర్ అని పిలుస్తారు.




ఇలాంటి నంబర్‌ను పొందేందుకు బీఎస్ఎన్ఎల్ తీసుకువచ్చింది. మీరు బీఎస్ఎన్ఎల్ నుంచి ఒక ప్రత్యేక నంబర్ కావాలనుకుంటే ఇప్పుడు మీరు దానిని ఆన్‌లైన్‌లో సులభంగా పొందవచ్చు. తన కస్టమర్లకు "మీ మొబైల్ నంబర్‌ను ఎంచుకోండి' అనే ప్రత్యేక సేవను అందిస్తుంది. దీని ద్వారా వారు తమకు నచ్చిన నంబర్‌ను ఎంచుకోవచ్చు. ఇంతకుముందు ఈ సౌకర్యం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అందుబాటులో ఉండేది. కానీ ఇప్పుడు ఇది దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. మీరు నంబర్‌ను పొందాలనుకుంటే మీరు కొన్ని దశలను అనుసరించాలి.

## ఆధార్‌కార్డ్ అప్‌డేట్స్ విషయంలో ఆ నిబంధనలు తెలుసా

**ఎన్నిసార్లు అప్‌డేట్ చేయించుకోవచ్చంటే**

భారతదేశంలో ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన రుజువుగా మారింది. పాఠశాలలో చేరడం నుంచి బ్యాంకు ఖాతా తెరవడం వరకు ప్రతిచోటా ఆధార్‌కార్డు తప్పనిసరైంది. అయితే ఈ ఆధార్ కార్డులో ఏదైనా సమాచారం తప్పుగా ఉంటే దాన్ని కరెక్షన్ చేయించుకోవాలని అందరికీ తెలుసు. కానీ ఆధార్ కార్డు అప్‌డేట్స్ విషయంలో నిబంధనలు కూడా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆధార్ కార్డులోని ఏదైనా సమాచారం తప్పుగా ఉంటే మనం ఆధార్ కేంద్రానికి వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఆధార్ కార్డులో పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జెండర్ మొదలైన సమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి వేర్వేరు పరిమితులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆధార్ కార్డులోని కొన్ని వివరాలను ఎన్నిసార్లైనా అప్‌డేట్ చేసుకునే సదుపాయం ఉండగా, మరికొన్ని వివరాలు ఒకసారి మాత్రమే అప్‌డేట్ చేసుకునే వీలు ఉంది. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులోని ఏయే వివరాలు ఎన్నిసార్లు అప్‌డేట్ చేసుకోవచ్చనే కీలక వివరాలను ఓ సారి తెలుసుకుందాం.

**మొబైల్ నంబర్**

ఆధార్ కార్డులోని మొబైల్ నంబర్ తప్పుగా ఉంటే లేదా మీరు మీ నంబర్‌ను మార్చి ఉంటే మీరు మీ మొబైల్ నెంబర్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు. అయితే ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్‌ను ఎన్నిసార్లైనా మార్చే సదుపాయం అందుబాటులో ఉంది.




**పేరు..**

మీరు ఆధార్ కార్డులో మీ పేరును కూడా అప్‌డేట్ చేసుకోవచ్చు. అయితే మీరు మీ ఆధార్‌లో పేరును అప్‌డేట్ చేస్తే కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆధార్‌లో పేరు మార్చడానికి యూఐడీఏఐ కేవలం రెండు అవకాశాలను మాత్రమే ఇస్తుంది. అంటే మీరు మీ మొత్తం జీవితంలో రెండుసార్లు మాత్రమే పేరును అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

**పుట్టిన తేదీ..**

ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే మీరు దానిని కూడా మార్చవచ్చు. పుట్టిన తేదీకి సంబంధించి యూఐడీఏఐ నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు ఆధార్ కార్డులో పుట్టిన తేదీని ఒక్కసారి మాత్రమే అప్‌డేట్ చేసుకునే వీలు ఉంటుంది. పుట్టిన తేదీ అప్‌డేట్ చేసుకోవడానికి జనన ధ్రువీకరణ పత్రం లేదా విద్యా ధ్రువీకరణ పత్రం వంటి పత్రాలు అవసరం అవుతాయి.

**చిరునామా..**

మీరు ఆధార్ కార్డు తీసుకునే సమయంలో వేరే ప్రదేశంలో నివసిస్తుంటే ఇప్పుడు మీ ఇల్లు మారి ఉంటే, మీరు ఆధార్ కార్డులోని ఇంటి చిరునామాను సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. మొబైల్ నంబర్ లాగానే మీరు మీ ఇంటి చిరునామాను ఎన్నిసార్లైనా అప్‌డేట్ చేసుకోవచ్చు.

**ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సౌకర్యాలు..**

ఆధార్ కార్డులోని విషయాలను అప్‌డేట్ చేయడానికి యూఐడీఏఐ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సౌకర్యాలను అందిస్తుంది. అయితే ఆన్‌లైన్ ద్వారా కొన్ని వివరాలను మాత్రమే అప్‌డేట్ చేసుకునే వీలు ఉంటుంది. ఇంటి చిరునామా, పేరు, పుట్టిన తేదీ, జెండర్ వంటి ఏదైనా సమాచారం అప్‌డేట్ చేయాలనుకుంటే ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా చేసుకోవచ్చు. అయితే మీరు మీ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయాలనుకుంటే లేదా మీ మొబైల్ నంబర్‌ను మార్చాలనుకుంటే కచ్చితంగా మీరు ఆధార్ కేంద్రాన్ని సందర్శించాల్సి ఉంటుంది.

# మరో కీలక మైలురాయిని చేరుకున్న భారత రైల్వేలు

**- వందే భారత్ కోచ్‌ల ఉత్పత్తిలో రికార్డు**

సామాన్యుడిని తక్కువ ధరలో గమ్యానికి చేర్చే ప్రజా రవాణా సాధనంగా రైలు ప్రయాణం ఉంటుంది. అయితే మారుతున్న టెక్నాలజీ ప్రకారం వేగంగా గమ్యస్థానానికి చేర్చేలా ఇటీవల రిలీజ్ చేసిన వందే భారత్ రైలుతో రైల్వే శాఖ కీలక మైలురాయిని చేరుకుంది. కోచ్‌ల ఉత్పత్తిలో రికార్డులను సృష్టించింది. భారత రైల్వే శాఖ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వందే భారత్ కోచ్‌ల ఉత్పత్తిని వేగవంతం చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ రైలు దేశంలో రైలు ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఇది రెండు గమ్యస్థానాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా దేశంలో రైలు రవాణాను కూడా మెరుగుపరిచింది.ప్రస్తుతం వందే భారత్ రైలు కోచ్‌లను చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) ఉత్పత్తి చేసి తయారు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐసీఎఫ్ వందే భారత్ రైళ్ల ఉత్పత్తిని భారీగా పెంచింది . భారత రైల్వే ఉత్పత్తి యూనిట్ ఐసిఎఫ్ చెన్నై, వందే భారత్ రైలు తయారీలో కొత్త రికార్డును సృష్టించడం ద్వారా 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఇటీవల ఐసీఎఫ్, చెన్నై దేశంలోని 82వ వందే భారత్ చైర్ కార్ రేక్ తయారీని పూర్తి చేసి అమర్చింది. ఈ కొత్త రైలు త్వరలో పట్టాలపైకి రానుంది. ఈ విజయంపై సీనియర్ రైల్వే అధికారి ఒకరు మాట్లాడుతూ ఈ కాలంలో ఐసీఎఫ్ వందే భారత్ చైర్ కార్ వెర్షన్‌కు సంబంధించిన 82వ రేక్‌ను విడుదల చేసిందని చెప్పారు. మార్చి 31, 2025 నాటికి మరో మూడు రేక్‌లను తయారు చేయాలని ఐసీఎఫ్ లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఐసీఎఫ్ మూడు రకాల కోచ్‌లతో వందే భారత్ ట్రైన్‌సెట్‌లను ఉత్పత్తి చేస్తోంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరం వరకు ఐసీఎఫ్ 16 కార్ కోచ్‌లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 136 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వీటిలో 8 సర్వీసులు సెంట్రల్ రైల్వే (సీఆర్), సౌత్ సెంట్రల్ రైల్వే (ఎస్‌సీఆర్) లకు చెందినవి. అలాగే ఆరు సర్వీసులు ఈస్ట్ కోస్ట్ రైల్వే (ఈసీఓఆర్), ఈస్ట్ సెంట్రల్ రైల్వే (ఈసీఆర్), తూర్పు రైల్వే (ఈఆర్) లకు చెందినవి. రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లునార్త్ సెంట్రల్ రైల్వే (ఎన్‌సీఆర్)కు కూడా సేవలను నిర్వహిస్తారు. నార్త్ ఈస్టర్న్ రైల్వే (ఎన్‌ఈఆర్), నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే (ఎన్‌ఎఫ్‌ఆర్), సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే (ఎస్‌ఈసీఆర్), వెస్ట్ సెంట్రల్ రైల్వే (డబ్ల్యూసీఆర్) ఒక్కొక్కటి 4 సర్వీసులను నడుపుతున్నాయి. పశ్చిమ రైల్వే (డబ్ల్యూఆర్) , వాయువ్య రైల్వే (ఎన్‌డబ్ల్యూఆర్) ఎనిమిది సర్వీసులను నడుపుతున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఉత్తర రైల్వే (ఎన్ఆర్) గరిష్టంగా నడిపిస్తుంది. ఏకంగా 22 సర్వీసులను నడిపిస్తుంది. అలాగే దక్షిణ రైల్వే 20 సర్వీసులు, ఆగ్నేయ రైల్వే (ఎస్ఈఆర్) 16 సర్వీసులు, సౌత్ వెస్టర్న్ రైల్వే (ఎస్‌డబ్ల్యూఆర్) 10 సర్వీసులు నడిపుతున్నాయి.



## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

### -ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఖమ్మం పల్లి, సీతం పల్లి, ఇప్పలపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ గ్రాడ్యుయేట్ లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలం లోనే దాదాపు 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో 317 జీవో ఏర్పాటు చేస్తే చాలా ఇబ్బందులు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 317 ను సవరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమార స్వామి, లీడర్లు మద్దెల రాజయ్య, రాకేష్,చారి, రాజేందర్, రాజ్ కుమార్, సాయితో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

### -గ్రంథాలయ,మార్కెట్ చైర్మన్ లు అంతటి అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చై ర్మన్ మినుపాల ప్రకాష్ రావులు గర్రెపల్లి లో ప్రచా రం నిర్వహించారు.

ఎమ్మెల్సీఎన్నికలను పురస్క రించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం సుల్తానా బాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ప్రచారం నిర్వ హించారు.వారితోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మాజీ సర్పంచ్ గర్రెపల్లి స త్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లె పల్లి జానీ, వైస్ చైర్మన్ డి శ్రీనివాస్, కొమురవెల్లి చక్రధర్, బండారి లచ్చయ్య, అక్షయ లు పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## ఎమ్మెల్సీగా పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్‌నే గెలిపించండి

### -యువ నాయకుడు పురం రమణ

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉ మ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ నే గెలిపించాలని యువ నాయకుడు పురం రమణ ఆదివారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని పూసాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల కరపత్రాలను పట్టభద్రులకు అందజేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పూసల లోని ఓటర్లను కోరారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటా

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



నమ్ముకున్న వాళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అధైర్య పడవద్దని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలో హైకోర్టు న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనుముల సత్యనారాయణను మంత్రి శ్రీధర్ బాబు పరమర్శించారు. ఇటీవల ఇనుముల సత్యనారాయణ తండ్రి, రిటైర్డ్ ఫారెస్ట్ ఉద్యోగి ఇనుముల శంకరయ్య ఆకస్మికంగా మరణించగా, శంకరయ్య దినకర్మలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని శంకరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది శశిభూషణ్ కాచే, నాయకులు గోటికారి కిషన్ జి, వోడ్నాల శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పాపారావు, మాజీ ఎంపీపీ లక్ష్మీరాజాం, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## సొంతగూటికి చేరిన సెగ్గం



**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ మాజీ నాయకులు సెగ్గం రాజేష్ తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తిరిగి సొంత పార్టీకి చేరుకున్నారు. శనివారం రాత్రి కరీంనగర్ లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి సెగ్గం రాజేష్ చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**



మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తండ్రి అనారోగ్యానికి గురి కావడంతో ఆదివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. పట్టణంలోని మర్రివాడలో ఉంటున్న శ్రీకాంత్ నివాసానికి వెళ్ళిన మంత్రి శ్రీధర్ బాబు అతని తండ్రి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఎలాంటి అవసరం ఉన్నా తన ఉన్నానని ఆయన అన్నారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శశి భూషణ్ కాచే, జక్కం రంజిత్, పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు అందజేత

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**




తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశానుసారం మంథని మండలంలోని రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుస్తకం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యమ ప్రశంస పత్రాలను అందజేసారు. డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు అక్కపాక లక్ష్మి, మంథని మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి జీవితంలో గొప్ప లక్ష్యం ఉండాలి

- తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలి
- గురుకులంలో మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలి
- మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో రాత్రి బస చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
ప్రతి విద్యార్థికి జీవితంలో గొప్ప లక్ష్యం ఉండాలని దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రాత్రి మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల%డ%కళాశాల (బాలురు)లో నైట్ హాల్ట్ నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళికను పరిశీలించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని, ఒకే రోజు అద్భుత ఫలితాలు సాధించడం కుదరదని, నిరంతర శ్రమ తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని ఆయన తెలిపారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ తూ. చ తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో కలిసి శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ హాస్టల్లోనే నిద్రించారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ.....

అంతకు ముందు మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారో లేదో తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన వివిధ పేషంట్లతో మాట్లాడారు వారి సమస్యలు, వారికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. వైద్యులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని గురుకులం ప్రిన్సిపాల్ వి. శ్రీనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- కాంగ్రెస్, బిజెపి శ్రేణులు స్థానిక ఎన్నికల లాగా ఇంటింటా ప్రచారం
- ఇండిపెండెంట్ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ బిసి అనే నినాదంతో ప్రచారం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి (నినాదం న్యూస్):**
కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ ఉ మ్మడి జిల్లాల పట్టాదారుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్ర చారం మరింత వేడెక్కింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారబోతుంది. పోలింగ్ గడువు దగ్గర పడడంతో కాంగ్రెస్, బిజెపి శ్రేణులు తమ అభ్యర్థి గెలుపు కో సం స్థానిక ఎన్నికల్లో ప్రచారం ఎలాగైతే చేస్తారో అ దేవిధంగా ప్రచార నిర్వహిస్తున్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతిష్టా త్మకంగా తీసుకొని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బరిలో ఉన్న అభ్యర్థి ఆల్ ఫోర్స్ న రేందర్ రెడ్డి ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు గెలిపించే బాధ్యత తీసుకొని మండలాల వారిగా కార్యకర్తల సమావేశం ఏర్పా టు చేస్తూ, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చే యాలని తన డైన శైలిలో సూచనలిస్తున్నారు.అ లాగే రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చే సిన సంక్షేమ పథకాలను వివరిస్తూ పట్టభద్రుల అ భ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే రోజురోజుకు మారుతున్న సమీకరణ ప్రచారంలో భాగంగా అ టు బిజెపి, ఇండిపెండెంట్ అభ్యర్థుల ప్రచారం జో రుగాసాగుతున్నాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి పు లి ప్రసన్న హరికృష్ణ గౌడ్ బీసీ నినాదంతో తన శైలి లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఇక నరేందర్ రెడ్డి నామినేషన్ వేసినప్పటినుండి ప్రతికూల వాతావ రణమే కనిపించింది. నరేందర్ రెడ్డి టీం వ్యవహార ధోరణి నచ్చని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రమైన అసంతృ ప్తితో రగిలిపోతున్నట్టు సమాచారం. పైకి పనిచేస్తు న్నట్టు నటిస్తూ.. లోలోపల మాత్రం ఆయన గెలు పు కోసం ప్రచారం నిర్వహిస్తూ అంతగా సహకరిం చటం లేదని పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నా యి. ప్రస్తుత పరిస్థితుల్లో నరేందర్ రెడ్డి టీం తమ సారు గెలుపు కోసం ఇప్పటికే పోలింగ్ బూతుల వారిగా ఓటరు జాబితా తీసుకొని ఓటర్ కు ఫోన్ చే స్తూ దగ్గరవుతున్నారు. ఈ టీం 20 నుండి 50 మంది ఓటర్లకు ఒక ఇన్చార్జి, సహాయకులను ని యమించి, వారిని కలిసి మద్దతు కూడ గట్టే ప్రయ త్నాలు చేస్తున్నారు. వారికి మెసేజ్ లు, వాట్సాప్ సందేశాలు, వీడియో ప్రచారం నిర్వహిస్తూ, ఓటర్ల కు కవర్లు పంపిస్తున్నట్టు ప్రచారం జోరు గా సాగు తుంది. ఏది ఏమైనా రసవత్తరంగా సాగుతున్న ఎ న్నికల నేపథ్యంలో కలిసొచ్చేది ఎవరికి అని వేచి చూడాల్సిందే.

## ఉద్యోగం పెట్టిస్తానంటే లక్ష రూపాయలు పెట్టి మోసపోయాను...!

**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 23, నినాదం న్యూస్:**



సింగరేణి ఆర్జీ2 లో తోటమాలి సెక్షన్ లో ఉద్యోగం పెట్టిస్తానని ఎనిమిదవ కాలనీకి చెందిన యూనియన్ లీడర్ ఈసంపల్లి రాజేందర్ లక్ష రూపాయలు డబ్బులు తీసుకొని ఉద్యోగం పెట్టియలేదు. డబ్బులు ఇవ్వమంటే బెదిరిస్తున్నాడని పూసాల విజయ భర్త యుగేందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జీ2 డివిజన్కు చెందిన యూనియన్ నాయకులు ఈసంపల్లి రాజేందర్.. 8వ కాలని రాజీవ్ నగర్ కు చెందిన పూసాల విజయ భర్త యుగెందర్ వద్ద నుండి అవుట్సోర్సింగ్ లేదా కాంట్రాక్టు తోటమాలి సెక్షన్ లో ఉద్యోగం పెట్టిస్తానని నమ్మబలికి మాయ మాటలు చెప్పి లక్ష రూపాయలు తీసుకున్నాడు. మోసపోయామని తెలిసి ఉద్యోగం పెట్టించలేదు కదా డబ్బులు ఇవ్వమని వారి ఇంటి చుట్టూ తిరిగితే నా దగ్గర డబ్బులు లేవు ఏమి చేస్తారో, చేసుకోమని బెదిరిస్తున్నాడని వాపోయారు. ఇండ్లల్లో కూలి పని చేసుకునే మాకు ఉద్యోగం పెట్టిస్తానంటే ఒంటిపై ఉన్న బంగారం అమ్ముకొని లక్ష రూపాయలు పెట్టామన్నారు. పలుసార్లు పెద్ద మనుషుల దగ్గరికి రమ్మని తెలిపినా పట్టించుకోవడంలేదని వారి ఇంటికి వెళితే కుటుంబ సభ్యులు కూడా దురుసుగా మాట్లాడుతూ బెదిరిస్తున్నారని ఈ విధంగా మోసం చేస్తున్న ఈ రాజేందర్ నుండి చాకలి వృత్తి ని నమ్ముకుని ఇండ్లల్లో పనిచేస్తూ బతుకుతున్న పేద కుటుంబాని కి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మిక సంఘాల నాయకులు మా కుటుంబానికి న్యాయం చేయాలని, మా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా డబ్బులు ఇప్పించాలని కోరుతున్నారు. ఈ విధంగా మోసపూరితంగా ప్రవర్తించే రాజేందర్ పై కఠిన చర్యలు తీసుకునేలా కార్మిక సంఘాలు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాం...

## నేడు ప్రజావాణి రద్దు

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు దీక్షలో ధర్మారం నాయకులు



**ధర్మారం ఫిబ్రవరి 23 ( నినాదం న్యూస్) :**
ఈరోజు మున్నూరు కాపు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో మున్నూరు కాపు నిరసన దీక్ష హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద చేపట్టారు. ఈ దీక్షలో ధర్మారం మండలం నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ కు 2000 కోట్లు కేటాయించాలని మంత్రివర్గంలో మున్నూరు కాపులకు అవకాశం కల్పించాలని అదేవిధంగా కోకాపేట లో భావన నిర్మాణం వెంటనే చేపట్టి 20 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు మున్నూరు కాపులు రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే వీటన్నిటిని దీక్ష ద్వారా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి పటేల్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ మునురుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ కుమార్ మునురుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదే దశరథం కాపు రైతు రక్షణ వేదిక చామ కూర రాజు ధర్మవరం మండలం మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త మోహన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎర్రం సంజీవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే... నా పై కుట్రలు

- వీళ్ళు విద్యావేత్తలు కాదు, విద్యా వ్యాపారవేత్తలు
- జై తెలంగాణ అని నినాదించేది నేనొక్కన్నె
- ఎన్నికలు సజావుగా జరగట్లేదు సర్దార్ రవీందర్ సింగ్



**పెద్దపల్లి,ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
ఓటమి భయంతోనే నా పై కుట్రలు చేస్తున్నారని,వీళ్ళు విద్యావేత్తలు కాదు,విద్యా వ్యాపారవేత్తలని,317 జివో ఉద్యోగులకు శాపంగా మారిందిని,ఎన్నికల నిబంధనలపై హై కోర్టు ను ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని,తెలంగాణలో ఎన్నికలు సజావుగా జరగట్లేదని మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్,కరీంనగర్,,మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్దార్ మాట్లాడుతూ,కరీంనగర్,మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తనపై కుట్రలు జరిగాయంటూ పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నవారే నని దుయ్యబట్టారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన అవి కాంగ్రెస్ ఖాతాలోకే పోతుందని,పట్టభద్రులు మోసపోవద్దని హెచ్చరించారు.ఉద్యమకారుడిగా అరెస్టులకు అదరకుండ,బెదరకుండా,ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా నేనున్నానని గుర్తుచేశారు.పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా మీ సమస్యలు పట్టించుకున్నారా ? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే లు,మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణను బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని తనకు బీ ఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ యేనని విమర్శించారు.నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రసన్న హరికృష్ణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వదని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణకు ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం, పుస్తకాల వ్యాపార స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు నిరసనలు చేశారా? అంటూ ప్రశ్నించారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు.నా పై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని నామినేషన్ వేసే సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం పట్ల ఫిర్యాదు చేస్తే, ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశారని కరీంనగర్, మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే వి,ఎన్,ఆర్,ఎం,ఎల్, సి.కం అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేశానని తెలిపారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని డబ్ల్యూ,డబ్ల్యూ, డబ్ల్యూ,వి.ఎన్.ఆర్.ఎమ్మెల్సీ.కం,అనే వెబ్‌సైట్,వారి పేరు మరియు మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపర్చారని ప్రశ్నించారు.ప్రభుత్వం,ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు.ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం,ఎన్నికల మోసం మరియు రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు.317 జీవో ఉద్యోగులకు శాపంగా మారిందని,వారికి అండగా నిలిచి రద్దు కోసం పోరాడుతానని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు శ్రమ దోపిడి కాకుండా పూర్తి 12 నెలల జీతాన్ని అందించేలా పీఎఫ్ పొందుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతిఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే తోనే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్తున్న అని హామీ ఇచ్చారు.కేవలం ఎన్నికల పేరుతో పట్టభద్రులను మభ్య పెట్టి మోసం చేస్తారని హెచ్చరించారు.

# బలహీన వర్గాల జనాభా ఆధారంగా వనరుల కేటాయింపు

- పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలను చేపట్టాం 56వేలు కల్పించడం జరిగింది
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్) :** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,.. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల జనాభా ఆధారంగా వనరుల కేటాయిపు. రిజర్వేషన్లు కల్పించాలని.. బీసీలకు అభివృద్ధి సంక్షేమం ముఖ్యం.అందుకే కుల గణన సర్వే ఆధారంగా బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్నాము. రాజ్యాంగ సవరణ చేసి బిసిలకు న్యాయం చేస్తారా చేయరా అని బిజెపి ని ప్రశ్నించారు.బిసి అభివృద్ధి కోసం కంకనం కట్టుకుని శ్రమిస్తున్న కాంగ్రెస్ ను బద్నాం చేసే కుట్రలు బిజెపి చేస్తోంది ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి కాంగ్రెస్ ఉంది. సామాజిక ఆర్థిక రాజకీయ పరమైన ఆలోచనతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం బిజెపి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధికి బాసటగా నిలిచి పొట్ట బదులు అండగా నిలవాలి.ఏది సంవత్సరాలపాటు నిరుద్యోగ సోదరులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మాకు ఉద్యోగాలు వస్తాయి పడిగాపులు కాసిన ఫలితం లేకుండా పోయింది పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరంగా చైర్మన్ నియామకం చేసుకొని అధికారులను చేసుకుని ప్రణాళిక బద్ధంగా చేసి పబ్లిక్ స్కూల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలను చేపట్టాం 56వేలు కల్పించం నిరుద్యోగ సమస్యను పారద్రోలం యువత ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అనేది టిఆర్ఎస్ పార్టీకి కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 10 సంవత్సరాల పాటు సహకరించండి ఉద్యోగాల కల్పనపై ఏనాడు ప్రశ్నించలేదు టీఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ చేతలు పట్టుకొని నడిచాయి యువతపై ఏనాడు చిత్తశుద్ధి కల్పించలేదు బిజెపి పార్టీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ప్రతి ఏడాదికి చేస్తామన్నారు విఫలమైంది కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మందికి వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు ఉద్యోగాల కార్యవర్గ జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టింది ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నాం. పండుగలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ట్రాన్సర్లు ప్రమోషన్లు సంబంధించిన అనేక సంబంధించిన అనేక అంశాలను పరిష్కరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగస్తుల డిజైన్ పెండింగ్లో ఉన్నటువంటి వాటిని అమలు గత ప్రభుత్వం గాడిదప్పిన పాలనతో ఉద్యోగాల ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించింది జిప్ ఎంఎస్ 317 ద్వారా తీసుకురావడానికి రూంలో విభజనకు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులు విభజన చేస్తూ స్థానికత విషయంలో రాష్ట్రీయపరమైనటువంటి. ఆలోచనతో ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఓ మంత్రిత్వ శాఖ ద్వారా వారు అక్కడ పూర్తిస్థాయిలో దాన్ని ఆమోదం రాష్ట్రపతి కి పంపించడం జరిగింది. బికెన ఎప్పుడు 317 ద్వారా పోరాటం చేస్తావని అంటుంది ప్రియ వన్ సెవెన్ జీరో అనేది బిజెపి పార్టీ చేసిన విఫలమైన ఆమోదం ద్వారా ఆ శాస్త్రయపరమైన ఆలోచన ద్వారా తీసుకురావడం జరిగింది. సంవత్సరంలోనే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి నాంది పలకడం జరిగింది. పట్టబదులంతా రాష్ట్ర ప్రభుత్వానికి పేదోడు వాదోడుగా నిలిచి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు వొడితెల ప్రణవ్ బాబు, సుడా చైర్మన్కే నరేంద్రరెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లె మోహన్, సంగీతం శ్రీనివాస్, ఎండీ తాజుద్దీన్, సమ్మద్ నవాబ్. ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని టౌన్ ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇష్టంగా చదవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రాత్రి కలెక్టర్ మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల (బాలురు)లో నైట్ హాల్ట్ నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) మాట్లాడి ఇష్టంగా చదివి లక్ష్యాన్ని చేరుకొని కన్న తల్లితండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులను కలెక్టర్ సంబోధించారు. ఈ సందర్భంగా గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళికను పరిశీలించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని, ఒకే రోజు అద్భుత ఫలితాలు సాధించడం కుదరదని, నిరంతర శ్రమ తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని ఆయన తెలిపారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి ఆయన (భోజనం)డిన్నర్ చేసి, విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ తూ.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం రాత్రి విద్యార్థులతో కలిసి కలెక్టర్ హాస్టల్లోనే నిద్రించారు. అంతకు ముందు మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారో లేదో తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన వివిధ పేషంట్లతో మాట్లాడారు వారి సమస్యలు, వారికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. వైద్యులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని గురుకులం ప్రిన్సిపాల్ వి. శ్రీనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్స్ ఎవరో చెప్పిన సమంత..



బ్యూటిఫుల్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. కుర్రాళ్ల ఫేవరెట్ హీరోయిన్ అయిన ఈ బ్యూటీకి లేడీ ఫాలోయింగ్ కూడా ఎక్కువే అని చెప్పుకోవచ్చు. సామ్ సినిమాలు ఫ్లాప్ అయినా.. బ్లాక్ బస్టర్ హిట్ అయినా మాకు ఆల్ టైం ఫేవరెట్ హీరోయిన్ అని చెప్పుకునే అభిమానులు కోట్లలో ఉన్నారు. తన టాలెంట్ ను అతితక్కువ సమయంలోనే బయటపెట్టి.. స్టార్ డమ్ సంపాదించుకుంది. కెరీర్ మొదట్లోనే ఈ భామ అగ్ర హీరోల సరసన అవకాశాలు కొట్టేసింది. కోట్లాది మంది ఫ్యాన్స్‌ను సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే సినిమాతో సినీ కెరీర్ ప్రారంభించిన సామ్ తర్వాత వరుస అవకాశాలు దక్కించుకుని నెటిజన్ల మనసులో చెరగని ముద్ర వేసుకుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సమ్‌థింగ్ సమ్‌థింగ్ ఎటో వెళ్లిపోయింది మనసు, అత్తారింటికి దారేది, ఆటోనగర్ సూర్య యశోద, ఓ బేబీ జాను, ఖుషీ వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇకపోతే తాజాగా సమంత ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తను మాట్లాడిన వీడియోలు పంచుకుంది. ఈ క్రమంలో ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్స్ ఎవరో చెప్పుకొచ్చింది. అమరన్ సినిమాలో సాయిపల్లవి బెస్ట్ ఫర్మామెన్స్ ఇచ్చిందని చెప్పుకొచ్చింది. అలాటే నజ్రియా సూక్ష్మదర్శినిలో, అలియా భట్.. జిగ్రాలో.. అనన్య పాండే కంట్రోల్ లో అద్భుతంగా నటించారని సామ్ వీడియోలో చెప్పుకొచ్చింది.



## గొప్ప మనసు చాటుకున్న

# విజయ్ సేతుపతి

### సినీ కార్మికుల కోసం భారీ విరాళం

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'తెన్మెర్కు పరువాకత్రు' సినిమా ద్వారా హీరోగా పరిచయమయ్యాడు. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుని స్టార్ హీరోగా మారాడు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన తెలుగు, తమిళ , హిందీ చిత్రాల్లో నటించి వెర్సటైల్ యాక్టింగ్‌తో దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారనడంలో అతిశయోక్తి లేదు. గత ఏడాది విడుదలై-2, మహారాజ్ సినిమాలతో వచ్చి బ్యాక్ టు బ్యాక్ వరుస హిట్స్ సాధించారు. అలాగే విలన్‌గా కూడా నటిస్తూ మెప్పిస్తున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి కృతిక ఉదయనిధి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తాజాగా, విజయ్ సేతుపతికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆయన సినీ కార్మికుల కోసం భారీ విరాళం అందజేసి నట్లు సమచారం. విజయ్ సేతుపతి యూనియన్‌కు రూ.1.30 కోట్లు ఇచ్చారు. దీనిని కార్మికుల ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించను న్నారు. మక్కల్ సెల్వన్ అందించిన సాయానికి గుర్తుగా ఈ అపార్ట్‌మెంట్‌కు విజయ్ సేతుపతి పేరు కూడా పెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు విజయ్ సేతుపతి పై ప్రశంసలు కురిపిస్తున్నారు. వావ్, సూపర్ మీరు దేవుడయ్యా అని కామెంట్లు చేస్తున్నారు. కాగా, విజయ్ సేతుపతి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. కనీసం ఏడాదికి ఒక్క చిత్రంలో అయినా ఏదో ఒక పాత్రలో నటించే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా సేవా కార్యక్రమాల్లోనూ భాగం అయి ఇలా సాయం చేస్తుండటం విశేషం.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో

# వస్తున్నా



'నా గత చిత్రాల్లో వరుసగా సీరియస్ పాత్రలు చేశాను. ఈసారి వాటికి భిన్నంగా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఉండాలని 'మజాకా' చిత్రం చేశాను. ఇలాంటి కాన్సెప్టతో ఇప్పటివరకూ మరో చిత్రం రాలేదు' అని హీరో సందీప్ కిషన్ అన్నారు. ఆయన హీరోగా నక్కిన త్రినాథరావు దర్శకత్వం వహించిన చిత్రమిది. రాజేశ్ దండా నిర్మించారు. ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మీడియాతో మాట్లాడారు. గతంలో 'బీరువా, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' లాంటి కొన్ని హాస్య చిత్రాల్లో నటించాను. కానీ వాటిలో పూర్తి స్థాయి కామెడీ పాత్ర చేయలేదు. 'మజాకా'లో ఆద్యంతం వినోదాన్ని పంచేలా నా పాత్ర ఉంటుంది. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు, ఫన్, ఎంటర్‌టైన్ మెంట్ ఉన్నాయి. 'మజాకా' క్లీన్ కామెడీ ఎంటర్‌టైనర్. నా కెరీర్‌లో ఇదే తొలి పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్. బంధువులు, స్నేహితులతో సంబంధం లేకుండా బతికే తండ్రీ కొడుకుల జీవితంలో జరిగిన సంఘటనల ఇతివృత్తంగా కథ సాగుతుంది. ఈ సినిమాలో అన్షు గారిని తీసుకో వాలనే ఆలోచన త్రినాథరావు గారిదే. అంత అందగత్తెను రావు రమేశ్ ప్రేమించే క్రమంలో పుట్టే వినోదం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఒక సన్ని వేశాన్ని ఎలా తీస్తే పండుతుందో త్రినాథరా వుకు తెలుసు. అందుకే ఆయన వరుస హిట్లు కొడుతు న్నాడు. విజయ్‌గారబ్బాయి సంజయ్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభ మైంది. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. సంజయ్ బాగా కష్టపడుతు న్నాడు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ కోసం ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను. త్వరలో 'ఫ్యామిలీ మాన్ 3' రాబోతోంది.

# ఆ విషయంలో బాధగానే ఉంది



'తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.' అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. 'తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.' అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. ఆ వ్యాఖ్యలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది తప్సీ. 'ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. నాకేం ఇబ్బంది లేదు. కంగనా ఎంతో టాలెంట్ కలిగిన నటి. ఆమెను కాపీ కొట్టాననంటే సంతోషంగా స్వీకరిస్తా. ఒక వ్యక్తి ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి. నేనైతే నాలా స్వశక్తితో ఎలాంటి నేపథ్యం లేకుండా ఎదిగిన అమ్మాయిని ఈ విధంగా విమర్శించను. కంగనాను కాపీ కొడుతున్నాను అన్నందుకు బాధలేదు కానీ.. కంగనాకు ఇచ్చినంత పారితోషికం నాకు రావడంలేదు. ఆ విషయంలో మాత్రం కాస్త బాధగా ఉంది.' అంటూ అందంగా నవ్వేసింది తాప్సీ.

## త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ


# సినిమా స్కూల్‌కు వెళ్తా : కమల్ హాసన్



సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిష తోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు. కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు. తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.

# రీ రిలీజ్‌కి రెడీ అవుతున్న కార్తీ 'యుగానికి ఒక్కడు'

తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు'(తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘ వన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొ రేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటిం చారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతు న్నారు మేకర్స్. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది. 1279లో చోళ రాజు తన రాజ్యాన్ని పాండ్యుల నుంచి కాపాడేందుకు తన కుమారు డిని తన ప్రజ లను రహస్య స్థలానికి పంపిస్తాడు. అయితే కనిపించ కుండా పోయిన చోళుల జాడని వెతకడానికి కార్తీతో పాటు శాస్త్ర వేత్తలు పాండ్య వంశానికి చెందినవారు ఒక ప్రమాదక రమైన ప్రయాణం చేపడతారు. అయితే వీరు వెళ్లే క్రమంలో ఎదురైన ప్రమాదాలు ఏంటి. వీరందరూ చివరికి చోళుల జాడను కనిపెడతారా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741